## కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ గా ఎంపీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ చెయ్యడం జరిగింది. ఈమేరకు లోక్ సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్లు, స్టీరింగ్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు రాజమండ్రి ఎంపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో విడుదల చేశారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ప్రారంభం





**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**నిడదవోలు, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** మారుమూల ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని క్రీడాకారులనుద్దేశించి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలు పట్టణంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుతూనే క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 1954లో ప్రారంభించిన క్రీడాకారుల సెలక్షన్స్ కార్యక్రమం నేటికీ కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, ఆకాశమే హద్దుగా క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. దేశస్థాయిలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే శక్తిసామర్థ్యాలు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయని, ప్రతిభకు మరింత పదునుపెట్టాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన క్రీడాకారుల సమాచారాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీల ద్వారా తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రధానంగా పాల్గొనడం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్ లో ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఉపకరిస్తుందని విద్యార్థులకు సూచించారు. నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురునాథ్, విద్యా కమిటీ ఛైర్మన్ సూరభ్, మండల పీడీలు, ఉపాధ్యాయులు, పట్టణ జనసేన అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి వాటిని పరి రక్షిద్దాం..

**- కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా "అకిరా మియావాకీ" కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లో డ్వామా ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందామని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం కింద "అకిరా మియావాకీ" మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి కనీసం ప్రతి మండలంలో ఐదు నుంచి పది వరకు ప్రదేశాలను గుర్తించి , కనీసం 25 సెంట్లు స్థలాన్ని ఈ మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. కలక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 2600 మొక్కలని రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి వారితో కలిసి ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడం కాకుండా వాటి నిర్వహణ బాధ్యతలు స్వీకరించాలన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం తో అనుసంధానం చేసి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.హౌపచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా కలక్టరేట్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించడం జరిగిందన్నారు.

పంట భూములని, అడవులను నివాస ప్రాంతాలు గా మార్చడం వలన మొక్కలును నాటే స్థలం లేకుండా ఉండే పరిస్థితిని చూస్తున్నామన్నారు. పశు పక్ష్యాదులు కూడా స్వేచ్ఛగా జీవించే పరిస్థుతులు లేవన్నారు. మనలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగ్య స్వామి రావాలని భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ప్రకృతి విపత్తులు, కరువు కాటకాలు నుంచి బయట పడాలంటే వాతావరణ సమతుల్యత పాటించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి .నరసింహులు , డ్వామా ఇన్చార్జ్ పిడి ఆర్. శ్రీరాములు నాయుడు, జిల్లా అధికారులు ఎస్ మాధవరావు, ఎన్ వివి ఎస్ మూర్తి, జి. స్వామీ నాయుడు, కె ఎస్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల సత్వరమే పరిష్కారం చేయండి

**-జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**



**గంగవరం/పాడేరు,సెప్టెంబరు 23:** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించి బాధితులకు తగిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా విజిలెన్స్ మరియు మోనటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు పరిహారం అందించడంలో జాప్యం చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు.పాడేరు, చింతపల్లి,పాడేరు సబ్ డివిజన్ల పరిధిలో కేసులు పరిష్కారంపై అధికారులతో చర్చించారు.2022 నుండి 2024 వరకు పాడేరు డివిజన్ పరిధిలో 12, చింతపల్లి 12, రంపచోడవరం 19, చింతూరు డివిజన్ పరిధిలో 9 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు 11 కేసులకు రూ.11 లక్షల 35 వేలు పరిహారం అందించారని చెప్పారు.చార్జిషీటు వేసిన 4 కేసులకు రూ.2 లక్షల 50 వేలు చెల్లించారని పేర్కొన్నారు. విశాఖ పట్నం,కాకినాడ జిల్లా కలెక్టరేట్లో అల్లూరి సీతా రామ రాజు జిల్లాకు సంబంధించిన కేసులను అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టరేట్ కు బదిలీ చేయడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గత మూడేళ్ల నుండి ఎన్ని కేసులను పరిష్కరించారు ? ఇంకా ఎన్ని కేసులు అపరిష్కృతంగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఇంకా ఎన్ని కేసులకు అదనపు పరిహారం చెల్లించాలని ఆరా తీసారు. భూ తగాదాల విషయంలో అసలైన హక్కుదారులు ఎవరో గుర్తించి త్వరతగతిన పరిష్కరించాలని సూచించారు.అత్యాచారం, హత్యలు జరిగిన కేసులకు భూమిని మంజూరు చేయాలని, ప్రభుత్వ భూమి అందుబాటులో లేక పోతే భూమిని కొనుగోలు చేసి బాధిత కుటుంబాలకు అందించాలని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని ఐటిడిఏ పి.ఓలకు సూచించారు. విద్యార్థులు సెలవులకు వెళ్లి 88 పాఠశాలలకు వచ్చేటప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. కమిటీ సభ్యులు కొంత మంది గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా చికెన్,మటన్లతో వంటలు చేసి పెడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.విద్యార్థుల మెనూ సక్రమంగా అమలు కావడం లేదన్నారు.ఐసిడిఏస్,గిరిజన సంక్షేమ శాఖ ( విద్య) అధికారులు విధిగా సమావేశానికి హాజరు కావాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్,జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, చింతూరు పి. ఓ. అపూర్వ భరత్ (వర్చువల్ ) డి. ఆర్. ఓ. బి.పద్మావతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. జనార్ధన రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డి. డి.ఎల్.రజని, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎ.ఓ. నాగరాజు, కమిటీ సభ్యులు, బాలు అవేసా, చెండా లోహితాస్, ఎస్.రాజారావు, సీతారామ్, సూపరిండెంటే ఎం. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయం




**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** ప్రజలకు సేవ చేయడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సోమవారం స్థానిక 6, 30, 31, 32, 33 డివిజన్లకు సంబంధించి జాంపేట ఆజాద్ చౌక్ వద్ద రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు అధ్యక్షతన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భముగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో నెరవేర్చుతూ వాటి ప్రయోజనాలను ప్రజలకు అందించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకోవడం జరుగుతుందని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ చివర లబ్ధిదారుని వరకు చేరుకునే విధంగా చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ వంద రోజులు పాలన దానికి ఉదాహరణ అన్నారు. ఒకవైపు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మరోవైపు అన్న క్యాంటీన్లు, గత ప్రభుత్వం రైతు వద్దు కొన్న ధాన్యానికి బకాయిలను చెల్లించకపోతే, నేడు ఆ బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ పౌరులు కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడవద్దు అని గత ప్రభుత్వం చేసిన బకాయిలన్నింటిని కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రజా వేదికలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తులో కూడా మీ సహాయ సహకారాలు, మీ అభిమానం ఇదే విధంగా కొనసాగాలని ఆయన కోరారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షులు మాలే విజయలక్ష్మి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చాన్ భాషా తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** జగ్గంపేట కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ లో సోమవారం అన్నదానం చేశారు. గండేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ సుంకవిల్లి భాస్కరరావు, వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు టిడిపి యువనేత సుంకపల్లి రమేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్నదానంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామన్నారు. పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, గండేపల్లి జడ్పిటిసి పరిమి బాబు, కొత్త కొండబాబు, జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, పైడిపాల సూరిబాబు, కంటిపూడి రామారావు, కంటిపూడి సత్యనారాయణ, విప్పర్ల సురేష్, సారంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న బాలికల హాస్టల్ పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** జగ్గంపేట మండలం రామవరం ఇందిరా యానాదుల కాలనీలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి సముదాయాన్ని సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ఎక్కడికక్కడ కిటికీలు ఊడిపోవడం, బిల్డింగ్ స్లాబ్ ముక్కలుగా రాలిపోవడంతో బాలికలందరూ భయాందోళనకు గురవుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే పరిశీలించి బాలికలు ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు. హాస్టల్ నిర్మించే వరకు వీరికి తాత్కాలికంగా ఏదో ఒకచోట వసతి కల్పిస్తామన్నారు. నూతన హాస్టల్ నిర్మించేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అడబాల వెంకటేశ్వర రావు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, ఎస్ డబ్ల్యు ఓ వాణి, బాలికల వసతిగృహం వార్డెన్ రోజా, బాలుర వసతి గృహం వార్డెన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ సంబంధిత పరీక్షలు ఉచితంగా చేయించుకోండి

### జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** ఈనెల 24, 25, 26 తేదీల్లో కాకినాడ జిజిహెచ్ లో దేశ విదేశాల నుండి క్యాన్సర్ స్పెషలిస్టులు వస్తున్నారని క్యాన్సర్ అనుమానం ఉన్న ప్రతి ఒక్కరు టెస్టులు చేయించుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. సోమవారం జగ్గంపేట మండలం కొత్తూరు గ్రామంలో స్వచ్ఛతాహి సేవా పక్షోత్సవంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే నెహ్రూ ప్రారంభించారు. తొలిత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం నుంచి కాకినాడ క్యాన్సర్ టెస్టులు చేయించుకోవడానికి వెళ్లే వారికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా బస్సు సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ అవకాశం సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, చల్లా రామ్మూర్తి, చింతల కన్నారావు, కేశిరెడ్డి శ్రీను, బద్ది సురేష్, సైనం శ్రీను, అడపా మైనర్, డాక్టర్ ప్రణీత్, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ మాధురి, డాక్టర్ చిన్న, డాక్టర్ అనుదీప్,డాక్టర్ అరోల్, డాక్టర్ రామ్ కుమార్, ఉపాధి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నజీరుద్దీన్ ను సత్కరించిన ఎమ్మెల్యే



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** ఇండియన్ ఐడిల్ ఫేస్ త్రీ పాటల పోటీల్లో విన్నర్ గా నిలిచిన తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన నజీరుద్దీన్ ను శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, లోటస్ స్కూల్ చైర్మన్ బొలిశెట్టి రాజేష్ సోమవారం సత్కరించారు. మంచి పాటలతో అందరినీ అలరింపజేసి అత్యధిక ఓట్లతో గెలుపొందిన నజీరుద్దీన్ ను ఎమ్మెల్యే అభినందించారు. గాయకుడు షేక్ ఖాసిం తన మనుమడు నజీరుద్దీన్ ను మంచి సంగీత గాయకుడిగా తీర్చిదిద్దడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా బహుమతులు సాధించడం అభినందనీయమన్నారు. నజీరుద్దీన్ ఉన్నతికి ఎప్పుడు ఏ అవసరమైనా తాముంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. 19 సంవత్సరాల వయసులో వర్తమాన గాయకుడిగా మంచి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. పవన్ కళ్యాణ్ చిత్రంలో ఒక పాట పాడే అవకాశం లభించడం ఇప్పటికే రెండు సినిమాల్లో నజీరుద్దీన్ పాటలు పాడడం అభినందనీయం. ఐదారు దేశాల్లో పాటలు పాడే అవకాశం లభించింది. ఈ సందర్భంగా నజీరుద్దీన్ ను ఎమ్మెల్యే సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నజీరుద్దీన్ తాత ఘంటసాల గాన సభ అధ్యక్షులు షేక్ ఖాసిం, వర్తనపల్లి కాశి , నీలపాల దినేష్, కాళ్ళ గోపికృష్ణ , మద్దాల మణికంత, బయనపాలేపు ముఖేష్ ,కేశవభట్ల విజయ్,అల్లు సత్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దుశ్చర్య... తిరుమల లడ్డూ అపవిత్రం

### - భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా గత ప్రభుత్వం నిర్ణయం

### - రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** హిందువులకు అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ విషయంలో జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మండిపడ్డారు. తిరుమల లడ్డూలో జరిగిన కల్తీని నిరసిస్తూ స్థానిక ఆజాద్ చౌక్‌లో టీడీపీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జగన్ ఫ్లెక్స్ దగ్ధం చేయడం జరిగింది. దీనికంటే ముందుగా వేద పండితులు టీటీడీ పవిత్ర కోసం వేద మంత్రాలు చదివారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల లడ్డూలో జరిగింది అపచారమని స్పష్టం చేశారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే అని అన్నారు. వ్యాపార సంస్థగా, రాజకీయ పునరావాస కేంద్రంగా, వారికి కావలసిన పనులు చేయించుకునేందుకు టీటీడీని ఉపయోగించుకున్నారన్నారు. ఏదైనా మళ్లీ ప్రజల మనోభావాలను కాపాడే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకున్నారన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా టీటీడీ బోర్డు సభ్యులను నియమించారన్నారని ఆరోపించారు. కనపడిన వారందరినీ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా నియమించారని ఆక్షేపించారు. 'శ్రీవారి దర్శనం టికెట్లను ఇష్టారీతిగా విక్రయించుకున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీని వినియోగించారని విమర్శించారు. 'వాళ్లు రాగానే నెయ్యి, ఇతర సరుకుల సరఫరాకు సంబంధించి రివర్స్ టెండర్ల పేరుతో నిబంధనలు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బ్రాహ్మణులు, అధిక సంఖ్యలో హిందువులు తదితరులు పాల్గొన్నారు.

# కళలు, సాంస్కృతిక వారసత్వానికి పెద్దపీట

### -రాబోయే రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం నిర్ణయం

### -ఆనం కళా కేంద్రంలో కూచిపూడి నాట్య ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళలు, సాంస్కృతిక వారసత్వానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో శ్రీ లలిత కళ నృత్యనికేతన్ ఆధ్వర్యంలోని భారతీయ నృత్యోత్సవం-13 కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. పోటా పోటీగా అద్భుతంగా కూచిపూడి నృత్యం చేసిన చిన్నారులను మంత్రి అభినందించారు. శుభాశీస్సులు అందించారు. ఆద్యంతం నృత్యోత్సవాన్ని మనసారా తిలకించారు. చిన్నారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మన భాష మన కళా సంస్కృతి ప్రాభవం కోల్పోతున్నామన్న నేపథ్యంలో వందలాది మంది చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తుంటే మన కళ శాశ్వతంగా అజరామరంగా నిలిచిపోతుందన్నారు. ఇలాంటి సాంస్కృతిక కళలను ప్రోత్సహించడం ద్వారా యువతను మంచి మార్గంలో తీసుకువెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి కళలకు ప్రభుత్వం తరఫున సాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వ్యయప్రయాసల కోర్చి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు, వేలాది మంది చిన్నారులకు తర్ఫీదునిస్తున్న గురువులను మంత్రి ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. అద్భుత కళాకారుడిగా ఎదిగి రాజమహేంద్రవరం ప్రాంతానికి కళలు, సాంస్కృతిక పరంగా పేరు తెస్తున్న కళా సేవ విభూషణ్, నాట్య గురువు ఆరవ ఆంజనేయులును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కళలకు అత్యంత ప్రాధాన్యమిచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వతహాగా కళాకారుడైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కళలకు పెద్దపీట వేయాలని ఆలోచిస్తున్నారన్నారు. సాంస్కృతిక రాజధాని, కళలకు కాణాచి, కళా సాంస్కృతిక వారసత్వం అందించిన రాజమహేంద్రవరంలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.. అలాంటి ప్రాంతానికి, ఇలాంటి కార్యక్రమాలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రిగా అతిథిగా రావడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నృత్య గురువులు, కార్యక్రమ నిర్వాహకులు, సంగీత నృత్య కళాశాలల అధ్యాపకులు, కూచిపూడి కళాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలుర తాత్కాలిక వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నెహ్రూ





**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** జగ్గంపేట శివాలయం వద్ద ఉన్న ఎంపీపీ స్కూల్ భవనాల్లో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.10 లక్షల వెచ్చించి పాఠశాల భవనాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, వంట గది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు స్టోర్ రూం వసతులతో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనం కూలిపోయే పరిస్థితుల్లో ఉండడంతో తాత్కాలికంగా వీరికి వసతి కల్పించడం జరిగిందన్నారు. తొందర్లోనే హాస్టల్ నిర్మించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటామన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఇన్వెర్టర్ బాహుకరిస్తున్న కొత్త కొండబాబుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణవర్మ, వేములకొండ జోగారావు, సత్తి సదాశివరెడ్డి, వైబోగుల కొండబాబుయాదవ్ నాండ్ల చిరంజీవి, సందక శంకర్, నేదురి గణేష్, మరుకుర్తి రాజు, పెద్దాపురం ఏఎస్ డబ్ల్యూఓ వాణి, వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రభాకర్, రోజా పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్ 23** అన్ని రంగాల్లో తాడేపల్లి గూడెం ను అభివృద్ధి పదంలో నడిపిస్తానని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానికుల సహకారంతో ఒకటో వార్డు మిలట్రీ కాలనీ నుంచి ఎన్ఐటి కి బైపాస్ రోడ్డుకు, కొండలమ్మ గుడి మెయిన్ రోడ్డుకు వెళ్లేలాగా అప్రోచ్ రోడ్డు కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గం దిక్సూచిగా మారిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ రోడ్డు వైడింగ్ లో భాగంగా అక్కడ నివసిస్తున్న వారి ఇల్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొంత భాగం తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. అందుచేత మరమత్తు పనుల కోసం వెంటనే తక్షణ సాయం కింద ఎమ్మెల్యే శ్రీనివాస్ తన సొంత నిధులు 20 వేల రూపాయలను బాధితుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మురళీ కృష్ణ, వర్తనపల్లి కాశి,పాలూరి వెంకటేశ్వరరావు,కాళ్ళ గోపికృష్ణ,చాపల రమేష్,అంతదర్,కొల్లి నానిబాబు, వడితే మూర్తి,రాజాల జగపతి,చంద్రకి రవి,చంద్రాకి అరవింద్, గుండుమోగుల సురేష్, పైబోయిన వెంకటరామయ్య,మాద్దాల మణికుమార్,అడబాల మురళీ,బయనపాలేపు ముఖేష్, కూచిపూడి రత్నజీ, దాగరపు శ్రీనివాస్,దాగరపు నాగు మరియు ప్రభుత్వ అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవిత్ర లడ్డుపై గత ప్రభుత్వం మహాపరాధం చేసింది....







## "తిరుమలని రక్షించండి - ధర్మాన్ని కాపాడండి" కార్యక్రమంలో నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 23.**పపంచంలోని హిందూ ధర్మాన్ని ఆచరించే భక్తులు ధార్మికులు పరమతంలో ఉండి కూడా తిరుమల ప్రసాదాన్ని పరమ పవిత్రంగా స్వీకరించి లడ్డు ప్రసాదంలో గత ప్రభుత్వానికి చెందిన పెద్దలు అపవిత్రం చేశారని అనపర్తి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతు అవశేషాలు కలిసిన కల్తీ నెయ్యి వాడిన విషయం వెలుగులోకి రావడంతో నియోజకవర్గానికి చెందిన హిందూ ధర్మాన్ని ఆచరించే, తిరుమల ప్రసాదాన్ని ఇష్టపడే భక్తులు, ధార్మికులు, ప్రజలు మండిపడ్డారు. నేడు అనపర్తిలో హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచమంతా కలియుగ వైకుంఠంగా భావించే తిరుమల తిరుపతిని గత జగన్ ప్రభుత్వం అపవిత్రం చేసింది. గడచిన ఐదేళ్ళ నుండి తిరుమల వెళ్ళిన భక్తులంతా అక్కడ జరుగుతున్న వ్యవహారాలపై అసంతృప్తిని వ్యక్తం చేయడం, పవిత్రత విషయంలో అపచారం జరుగుతుందంటూ ఆందోళన వ్యక్తం చేయడం చూసాం. కానీ పరమ పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదం లడ్డూ విషయంలో కూడా జగన్ ప్రభుత్వం 532 కోట్ల రూపాయిలు కైంకర్యం చేయడం తాజాగా వెలుగులోకి రావడం విస్మయం గొలుపుతుందన్నారు. మహాప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో గొడ్డు మాంసం, పంది మాంసం అవశేషాలు ఉన్నాయని తేలడంతో దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దీనికి భాధ్యులైన వారందరినీ శిక్షించాలని దేశవ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కోరుతున్నారు. సాక్షాత్తూ రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్రప్రభుత్వం తగు విచారణ చేయించమని ముఖ్యమంత్రిని కోరడం గమనార్హం. కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరుడికి అపవిత్రం చేయడం దారుణం. నాడు అన్న ఎన్టీఆర్ దగ్గర నుండి ప్రతీ ముఖ్యమంత్రి తిరుమల పవిత్రతని కాపాడటం కోసం పాటుపడ్డారు. ఇద్దరే ఇద్దరు తిరుమల పవిత్రతకి భంగం తెచ్చారు. ఒకరు ఏడు కొండలు కాదు రెండే కొండలు అంటే మరొకరు లడ్డూలో జంతు అవశేషాలు పెట్టించారు. ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. తిరుమలతో బాటుగా గడచిన ఐదేళ్ళుగా రాష్ట్రంలో అన్ని దేవాలయాలలో జరిగిన సంఘటనలపై కూడా విచారణ జరిపించండి దేవాలయాల పవిత్రతని కాపాడాలని భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. అనపర్తి శ్రీ రామిరెడ్డి మంగయమ్మ కళావేదిక వద్ద ఉన్న రామ కోటి స్తూపం వద్ద రామకృష్ణారెడ్డి కొబ్బరికాయ కొట్టి ర్యాలీని ప్రారంభించారు. మహాత్మా గాంధీ విగ్రహం, దేవి చౌక్ సెంటర్ వరకు పాదయాత్ర చేసి రోడ్ పై బైఠాయించి జగన్మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఆయన వెంట ధార్మిక సంఘాల నాయకులు, సభ్యులు, ప్రజాసంఘాల సభ్యులు, నాయకులు, ఎన్ డి ఏ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పెళ్ళికానుక అందజేసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** జగ్గంపేట నియోజకవర్గం లో పెళ్లి చేసుకునే యువతులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20వేలు పెళ్లి కానుకగా ఇస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామానికి చెందిన కాకర మణిబాబు, మాణిక్యం దంపతుల కుమార్తె స్నేహ మరియు లాజర్ దంపతుల వివాహం సోమవారం వీరవరం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆ పెళ్ళికి హాజరై వధువుకు రూ.20వేలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పెళ్లి చేసుకునే యువతుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. దీనికోసం వారం రోజులు ముందుగా ఫౌండేషన్ వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట రవి, తోట గాంధీ, మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటి బాబు, గొల్లపల్లి సూరిబాబు, కంచుమర్తి రాఘువ , సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు , పాఠంశెట్టి రవి, కుంచే తాతాజీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాల పవిత్రత కాపాడటమే మా ప్రభుత్వం లక్ష్యం





## వాడపల్లి వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం సంప్రోక్షణ చేసాం : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 23** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన కలియుగ ప్రత్యక్ష దైవం వాడపల్లి చందన వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం వాడపల్లి వెంకన్న లడ్డూ ప్రసాదం సంప్రోక్షణ కార్యక్రమానికి ఆలయ పండితుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ

భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయాల పవిత్రతను కాపాడటమే తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కలియుగ దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వునూనె ను వాడటం బాధాకరం అని భక్తుల మనోభావాలు కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.1940 సం,కాలం నాటి నుంచి తిరుమలలో లడ్డూ ప్రసాదం ఇవ్వడం జరిగిందని ఆనాటి నుండి ఏనాడు అపవిత్రం జరగలేదని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం పాలకుల సమయంలోనే

ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేవాలయాల పవిత్రత కాపాడటానికి,భక్తుల మనోభావాలు కాపాడటానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి,యల్లమెల్లి జగన్మోహన్,పల్లికొండ సుధీర్, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్మూలన, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన ర్యాలీ





**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** జగ్గంపేటలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో గ్రామ స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేటలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పారిశుధ్య నిర్మూలన, ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం నుంచి జగ్గంపేట నాలుగు కూడలి జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పూర్ణిమ మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, ప్లాస్టిక్ వాడకం నిర్మూలన, పౌష్టికి మహొత్సవాలు, బేటి బచావో బేటి పడావో, పౌష్టికాహారం కోసం తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని, ప్రకృతిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట తహసీల్దార్ జె.వి.ఆర్ రమేష్, ఎంఈఓ స్వామి, పంచాయతీ కార్యదర్శి రాజన్ రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.సునీత, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల్లో ఫీజులు షెడ్డుల్లో చదువులు

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమంటూ ఆందోళన




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**లక్షల్లో ఫీజులు కట్టించుకుని షెడ్డుల్లో చదువులు చెబుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శిస్తూ స్థానిక శశి ఇంజనీరింగ్ కాలేజీ వద్ద కొంతమంది సోమవారం బైటాయించారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న వారు విలేకరులతో మాట్లాడుతూ ఉంగుటూరు మండలం నీలాద్రి పురానికి చెందిన సిహెచ్ వర్షిత శశి కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోంది. ఈనెల 19 వ తేదీన ఈమెను కాలేజీలో పాము కరిచింది. ఈ విషయం కళాశాల సిబ్బందికి చెప్పిన నిర్లక్ష్యంగా ప్రవర్తించి మధ్యాహ్నం మూడు గంటలకు విద్యార్థిని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ చేసి రపించి ఆమెను అప్పగించారు. వారు స్థానిక ప్రభుత్వాసుపత్రిక తరలించి వైద్య చికిత్స అందించారు. ఈ విషయమై శశి విద్యా సంస్థలు చైర్మన్ బూరుగుపల్లి గోపాలకృష్ణను విద్యార్థిని తండ్రి బంధువులు కలిశారు. అయితే చైర్మన్ తమకు సరైన సమాధానం చెప్పలేదని, తమ పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఎం పార్టీ తాడేపల్లిగూడెం మండల నాయకులు కండెల్లి సోమరాజు, కే శేఖరు, చదలవాడ కాంతారావు, తాడేపల్లి వెంకట్రావు, పెనుమాక మధు, పొట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థినిని ఆదుకుంటాం**
**శశి విద్యా సంస్థలు చైర్మన్ వేణుగోపాలకృష్ణ**

శశి కళాశాలలో విద్యార్థినిని పాము కరిచిన సంఘటనపై వేణుగోపాలకృష్ణ విలేకరులతో మాట్లాడారు. విద్యార్థినికి పాము కరిచిన వెంటనే ఆసుపత్రికి తరలించమని ఆదేశించానన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స అందించిన అనంతరం ఆరోగ్యం కుదుట పడిన తర్వాత ఇంటికి పంపారని తెలిపారు. విద్యార్థిని విషయంలో కావలసిన సహాయ సహకారాలు తమ అందిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థిని తండ్రి బంధువులు విషయంలో తాను దురుసుగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. విద్యార్థిని కళాశాలలో విద్య పూర్తయ్యేంతవరకు తాము ఆరోగ్య విషయంలో చర్యలు తీసుకుంటామని గోపాలకృష్ణ చెప్పారు.

# రైతులకు ఎలుకల మందు పంపిణీ

**కాజులూరు, పెన్ పవర్ ,సెప్టెంబర్ 23:** సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అన్ని రైతు సేవ కేంద్రాల వద్ద మంగళవారం రైతులకు ఉచితంగా ఎలుకల మందు బ్రమో డయోలోన్ మిశ్రమాన్ని పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వి అశోక్ సోమవారం మీడియాకు తెలియజేశారు. మండలానికి సంబంధించి ఈ 81 కేజీల ప్రమోడయోలోన్ మందు కేటాయించడం జరిగిందన్నారు. మీ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్ద వెళ్లి రైతులు ఎలుకల మందును తీసుకోవాలని ఆయన సూచించారు. రైతులంతా ఎలుకుల నివారణ సామూహికంగా చేపట్టాలని ఏవో సూచించారు.

# కాలి నడకన తీర్థయాత్ర చేసే భక్తులకు ఉచిత భోజనం, వసతి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** కాలి నడకన తీర్థయాత్ర చేసే భక్తులకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తున్నట్లు జగ్గంపేట రుచి నాగేంద్ర చౌదరి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జగ్గంపేట-రాజమండ్రి రోడ్డులో హొటల్ రుచి ఎదురుగా ఉన్న మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సీలో ఈ వసతి, భోజనం ఏర్పాటు చేశామన్నారు. సంవత్సరంలో 365 రోజులు కూడా ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగపరుచుకోవచ్చన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమాన్ని సుమారు 5 సంవత్సరాల నుంచి నిర్విరామంగా కొనసాగిస్తున్నామని ఇప్పుడు 6వ సంవత్సరంలో అడుగుపెట్టడం జరిగిందన్నారు. కాలినడకన వెళ్లే భక్తులంతా ఈవిషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని నాగేంద్ర చౌదరి తెలిపారు.

# ప్రజా శ్రేయస్సు లో వందవ రోజు ఇది మంచి ప్రభుత్వం



**కొట్టపేట,పెన్ పవర్ సెప్టెంబరు 23**కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ఆర్థిక సంక్షోభం లో కూడా సంక్షేమం అందిస్తూ ,ఈ వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది.ఈనేపధ్యంలో తమను ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని కొత్తపేట నియోజక వర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు కొత్తపేట సచివాలయం 2 పరిధిలోని మారుతి సెంటరు వీధిలో ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజల వద్దకు వెళ్లి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి ,దూనబోయిన ప్రదీప్ ,జోగి గని రాజు సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

# బలవర్ధక ఆహారం తీసుకోవాలి.పోషకాహార వారోత్సవాలు. గర్భిణీలకు సిమంతాలు.



**మండపేట.పెన్ పవర్.సెప్టెంబర్ 23:** గర్భిణీలు బలవర్ధక ఆహారం తీసుకోవాలని చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మండపేట టౌన్ హల్ వద్ద సోమవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సిమంతాలు నిర్వహించారు. మొత్తం 64 మంది గర్భిణీలకు సిమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు , చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి లు హాజరయ్యారు. ఐ సి డి ఎస్ పీ ఓ, సూపర్వైజర్ లు ఆద్వర్యంలో లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, మండపేట నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కోటిపల్లి సాయి రామ్, వైస్ చైర్ పర్సన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిలర్లు చిట్టూరి సతీష్,గుండు రామ తులసి,మందపల్లి రవి కుమార్,కొవ్వాడ బేబీ,మలసాని సీతామహాలక్ష్మీ,కాళ్ళకూరి స్వరాజ్య భవాని,బొక్కా సరస్వతి, వైస్సార్సీపీ నాయకులు ఎర్రగుంట అయ్యప్ప,టీడీపీ నాయకులు వాదా ప్రసాద్, చింతల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి సహాయ కమిషనర్ గా చక్రధర్ రావు,బాధ్యతలు



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 23** కోనసీమ కలియుగ పుణ్యక్షేత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చందన వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న క్షేత్రానికి సహాయ కమిషనర్ గా నల్లం చక్రధర్ రావు, సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ పవిత్రతను కాపాడుతామని అన్నారు

# రాజకియ కక్షలు లేని పాలన.



### శాంతి యుత నియోజకవర్గం ఇది.

### అభివృద్దే ధ్యేయం.

**మండపేట..పెన్ పవర్.సెప్టెంబర్ 23:**మండపేట లో మంచి ప్రభుత్వం.వ్యక్తిగత రాజకియ కక్షలు లేని పాలన తనదని ఎమ్మే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట మునిసిపాలిటీ వద్ద సోమవారం మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సభ కు చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కి పెద్ద పీట వేస్తానని చెప్పారు.రాజకియ కక్షలు, వ్యక్తి గత కార్పణ్యాలు వుండకూడాదన్నారు. కేవలం మంచి చేస్తేనే ప్రజలు ఆదరిస్తారని పేర్కొన్నారు. నియోజక వర్గంలో శాంతి యుత వాతావరణం వుండలనేదే తన అభిమతమని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి వివరించారు. ఎన్నికల ముందు వలేంటర్ లతో ఫించన్ పంపిణీ చేయకూడని ఎన్నికల సంఘం ఆదేశిస్తే టిడిపి జన సేన కుట్ర అని అప్పటి వైసిపి నేతలు విమర్శలు చేశారన్నారు.ఇప్పుడు అదే వలేంటిర్ లు లేకుండా ఒకటో తారీఖు అంతకంటె రోజు ముందు అందరికీ పెంచిన ఫించన్ లు అందించినట్లు వివరించారు. ప్రభుత్వ లక్ష్యాలు వివరించారు. ఎన్నికల హామీ లన్నీ నెరవేరుస్తామని చెప్పారు.

**కరోనా సేవలే తమను గెలిపించాయి...**
**టిట్కో రుణాలు మాఫీ చేయండి...**
**చైర్ పర్సన్ రాణి..**

కరోనా సమయం లో తమ వైసిపి ప్రభుత్వం చేసిన సేవల ఫలితంగా అనంతరం జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో తాను, మెజార్టీ కౌన్సిలర్ లు ఎన్నికయ్యమని చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. ఈ దశ లో సభ లో వున్న టిడిపి కార్యకర్తలు వాగ్వాదం కు దిగారు. ఎమ్మెల్యే సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమం లు ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం లో తప్పు ఒప్పులు ఉంటాయన్నారు. ప్రజలు తాము కరోనా లో ఇంటింటి కి తిరిగిన సేవలను గుర్తు ఉంచుకొని తమకు పట్టం కట్టరాన్నారు. ఇప్పుడు పార్టీ లు మారిన కౌన్సిలర్ లు సైతం ఆ రోజుల్లో ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని పేర్కొన్నారు. మండపేట టి డ్కో అపార్ట్మెంట్ రుణాలు రద్దు చేస్తామని ఎన్నికల్లో ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఆ హామీ నెరవేర్చాలని పేర్కొన్నారు. రుణాలు మంజూరైన లబ్ధిదారులు బ్యాంక్ లో సొమ్ము నిల్వ ఉంచకూడదన్నారు. మాజీ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రజా నాయకుడని కొనియాడారు. వరసగా నాలుగు సార్లు ఎమ్మెల్యే ఎన్నికైన ఘనత ఆయన కు దక్కుతుందన్నారు. నియోజక అభివృద్ధి కి ఆయన ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొన సత్యనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి గోడవర్తి రామచంద్రరావు, నియోజక వర్గ బిజెపి కన్వీనర్ కోటి పల్లి సాయి రామ్, జన సేన టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, జన సేన నాయకులు శెట్టి రవి కుమార్,వైస్ చైర్మన్ పిల్లి గణేష్, కౌన్సిలర్ లు కొవ్వాడ బేబి అపన్నబాబు,గ్రంధి శ్రీనివాస్, మలసాని సీతామహాలక్ష్మి, చిట్టురీ సతీష్, యరమాటి గంగరాజు, గుండు రామ తులసి, కాళ్ళకూరి స్వరాజ్య లక్ష్మి, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి నాయకులు మల్లిపూడి గణేష్, వాకచర్లగుప్తా, మందపల్లి దొరబాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షా మెడికల్ క్యాంపు





### కార్మికుల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత-ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, పెన్ పవర్ సెప్టెంబర్ 23**స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం సురక్షా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ,కార్మికులందరికీ ఆరోగ్య పరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, తద్వారా వారికి అవసరమైన చికిత్స చేయడం జరుగుతుందన్నారు.
కొత్తపేట నియోజకవర్గం పరిధిలో 481 మంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని, వారి ఆరోగ్యం కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్త్ ఇన్స్యూరెన్స్ చేయించుకోవడం ద్వారా కార్మికులకు మంచి జరుగుతుందని, దీనిని అందరూ వినియోగించుకోవాలని సత్యానందరావు సూచించారు.అనంతరం కార్మికులకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీనివాస్,కంఠంశెట్టి చంటి,పల్లికొండ సుధీర్,పాలూరి జయప్రకాశ్,చోడపనిడి ఉమా,ఆద్ధంకి చంటిబాబు,బూసి వెంకటరమణ, కముజు శ్రీను,ముద్రగడ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి గైనకాలజీ ఓపీడీ ఎస్ఆర్ఎంటీ బ్లాక్ వద్ద ఏర్పాటు చేసిన గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పీఐఎస్సీసీ ప్రెసిడెంట్ జీన్ టాల్బర్ట్ ఫాకోగ్, లీడ్ ఇండియన్ ఆపరేషన్స్ డా. సమత కడియాల తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించే లక్ష్యంతో జీజీహెచ్ లో ప్రసూతి, గైనకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ –గ్లోబల్ (పీఐఎస్సీసీ) విభాగం సంయుక్తంగా గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహిస్తోందన్నారు. ఈ క్యాన్సర్ శిబిరం ఈ నెల 23 నుంచి 26 వరకు నాలుగు రోజులు పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలకు హాజరయ్యే మహిళలు తమ వివరాలను ముందుగా 8885253889 వాట్సాప్ ఫోన్ నెంబర్ లేదా rormckkd@gmail.com ఈ–మైల్ ఐడీకి వివరాలు పంపించి, తమ పేర్లు నమోదు చేసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డా.ఎస్.లావణ్య కుమారి తెలిపారు.కార్యక్రమంలో విశాఖపట్నం హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ హెచ్వోడి డోలోరోసా ఫెర్నాండెజ్, అమెరికన్ కాలేజ్ ప్రసూతి, గైనకాలజిస్ట్స్ డా.సుసాన్ కోక్రాన్, డా.కరోల్ హౌబాచ్, జీజీహెచ్ రేడియేషన్ ఆంకాలజీ, ఓబీజీ విభాగాల హెచ్వోడిలు డా.పీ.శ్రీనివాసన్, డా.అనురాగమయి కమ్యూనిటీ మెడిసిన్ డా.రుక్మిణి ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అర్జీలను నాణ్యతతో పరిష్కారించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో డా.డి.తిప్పేనాయక్‌బీ సీపీవో పీ.త్రినాథ్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీపీఎం ఎస్డీసీ లావణ్య హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన 534అర్జీలు అందాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. నెల 28, శనివారం పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారం, సన్నద్ధతో సమావేశాని హాజరు కావాలని ఆయన అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ప్రత్యేక పూజలు చేసిన తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా సోమవారం గండేపల్లి మండలం ఉప్పలపాడులో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేక పూజలు చేశారు. గండేపల్లి జనసేన నాయకులు మేడిబోయిన శ్రీను గణపతి హెూమాలు, లలితా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ గత జగన్ రెడ్డి ప్రభుత్వం కాసులకు కక్కుర్తి పడి నెయ్యిని కల్తీ చేసి హిందువుల మనోభావాలను ఎంతగానో దెబ్బతీసిందన్నారు. వెంటనే ఈ విషయం మీద సిబిఐ ఎంక్వయిరీ వేసి జగన్ రెడ్డిని అరెస్టు చేయాలని లేకపోతే హిందూ సంఘాలతో కలిసి నిరసన దీక్షలు చేస్తామన్నారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా దేవాలయాలలో హెూమాలు, లలితా పారాయణాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను బ్రదర్స్, అంకం ఓం, సత్తి సోమరాజు, సూరంపాలెం బాలు, మాదారపు వీరబాబు, మొగిలి గంగాధర్, దొడ్డ శ్రీను, కాయల మణికంఠ, రేవూరి శ్రీనివాస్, బచ్చల రాజు, వీరబాబు, పితాని వీరబాబు పాల్గొన్నారు

### చెకుముకి టాలెంట్ పరీక్ష గోడ పోస్టర్ విడుదల



**ఆత్రేయపురం పెన్ పవర్ సెప్టెంబర్ 23** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి టాలెంట్ పరీక్ష గోడ పోస్టర్ ను సోమవారం ఆత్రేయపురం మండల విద్యా శాఖాధికారులు వరప్రసాద్, సాహెబ్ లు ఉచ్చిలి హై స్కూల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్లు గోవిందు, రవి ఈ నెల 25 పాఠశాల స్థాయి లోను అక్టోబర్ 1 మండల స్థాయిలోను,అక్టోబర్ 27న జిల్లా స్థాయి లోను, నవంబర్ 9,10 వ తేది లలో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, వాసుకి,అదృష్టం, శ్యామ్, శాంతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

### అన్నదేవరపేటలో వందరోజుల సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ 100 రోజులు దిగ్విజయంగా ప్రభుత్వాన్ని నడపటమే కాకుండా ప్రజా సంక్షేమాలు ప్రజలకి అందించిన తీరు చాలా అద్భుతమని ఎన్డీఏ కూటమి నాయకులు అన్నారు. అన్నదేవరపేటలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చెయ్యటం జరుగుతుంది. ప్రతి సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలకి అండగా నిలబడటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కూచిపూడి హనుమంతరావు, కూచిపూడి గణేష్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు చెవ్వూరి బంగార్రాజు, పేరూరు రమణ, కొడమంచిలి జాన్ బాబు, హై స్కూల్ చైర్మన్ ఉప్పే బంగారం, బొచ్చు శ్రీను, కొండే వెంకట్రావ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యటం జరిగింది.

### ముళ్ళపూడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్డీఏ కూటమి నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి అయిన ముళ్ళపూడి వెంకటరత్నం స్వర్గస్తులయ్యారు. ఆయన చిత్రపటానికి అన్నదేవరపేట గ్రామానికి చెందిన పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించటం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ప్రెసిడెంట్ ముళ్ళపూడి శ్రీరామ చంద్రమూర్తి, కూచిపూడి లక్ష్మణ్ రావు, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, జనసేన పార్టీ అన్నదేవరపేట గ్రామ అధ్యక్షులు చెవ్వూరి బంగార్రాజు, ఇంజరపు అబ్బులు, కూచిపూడి శివ, సువ్వాడ రమణ తదితరులు ముళ్ళపూడి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ వర్క్ షాప్ లో పాల్గొన్న ఎంపీడీవో









**వై రామవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ సంపూర్ణ పోషణ అభియాన్ వర్క్ షాప్ లో సోమవారం వై.రామవరం ఎంపీడీవో కే బాపన్న దొర పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి పలువురు అధికారులు నీతి అయోగ్ కార్యక్రమానికి ఢిల్లీ వెళ్లడం జరిగిందన్నారు. మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి వై రామవరం మండలాన్ని ఎంపిక చేశారని, అభివృద్ధికి ఎంతో శుభ పరిణామం అని ఎంపీడీవో తెలిపారు. సోమవారం ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ మీటింగ్ లో బ్రెయిన్ స్టార్మింగ్ వర్క్ షాప్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో జరిగిందన్నారు. ఈ వర్క్ షాప్ లో వై. రామవరం మండలం ఎదుర్కొంటున్న సమస్యలనువిపులంగా ప్రజెంటేషన్ చేయడం జరిగిందని తెలిపారు.మండలములో ఎక్కువగా త్రాగునీటి సమస్య ఉందని, అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం లేదని, కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిస్థాయిలో లేదని, కొండ కాలువలకు సెలయేర్లకు వంతెనలను ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో వైద్య సదుపాయము, విద్యా సౌకర్యాలు మెరుగుపరచాలని,గిరిజన రైతులకు సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయాలని,విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అత్యవసర వైద్య సహాయం కోసం రహదారి సౌకర్యాలు లేకపోవడంతో గిరిజనులకు డోలిమో తలు తప్పడం లేదని, కొన్ని సందర్భాలలో మృత్యువాత పడుతున్నారు అని అన్నారు. నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా వై రామవరం మండలాన్ని ఎంపిక చేసిన ప్రధానమంత్రి, సంబంధిత శాఖ మంత్రి, అధికారులకు ఎంపీడీవో బాపన్న దొర కృతజ్ఞతలు తెలిపారు.

# బాస్కెట్ బాల్ ఆటల పోటీలను ప్రారంభించిన మంత్రి సుభాష్





**లిరామచంద్రపురం/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 23,**
నేటితరం పిల్లలు చదువులతోపాటు ఆటలకు కూడా సమయం కేటాయించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం ఉదయం రామచంద్రపురం శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్ బాల్ సబ్ జూనియర్ బాలుర బాలికల ఛాంపియన్షిప్(అండర్ 13) ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుతం చాలా ప్రైవేటు పాఠశాలలలో పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలాల లేవని.. కొన్ని చోట్ల అయితే ఏకంగా కమర్షియల్ కాంప్లెక్స్ లో పాఠశాల నిర్వహిస్తున్నారు అన్నారు. నేటి తరం పిల్లలు ఆటలకు సమయం కేటాయించక,శారీరక శ్రమ తక్కువ అవడంతో చిన్నతనంలోనే బీపీ షుగర్ వంటి రోగాల బారిన పడుతున్నారన్నారు. ఆటలు ప్రాముఖ్యత మీద పాఠశాలల యాజమాన్యాలు అవగాహన పెంచుకుని పిల్లలు ఆటలు ఆడే విధంగా ప్రోత్సహించాలన్నారు. క్రీడలలో ఎవరో ఒక్కరే లేదా ఒక టీం మాత్రమే విజేతగా నిలుస్తుందని ఆ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆయన సూచించారు. పిల్లలు ప్రతిరోజు కనీసం రెండు గంటలు క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. క్రీడల్లో ఉన్నతంగా రాణించిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కాసేపు మంత్రి పిల్లలతో కలిసి బాస్కెట్బాల్ ఆడారు.ఉమ్మడి ఈస్ట్ గోదావరి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ , ఛాంపియన్షిప్ నిర్వాహకులు చక్రవర్తి మాట్లాడుతూ.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి వివిధ గ్రామాల నుంచి 14 బాలుర టీములు, 8 బాలికల టీంలు సబ్ జూనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొనడానికి వచ్చాయని.. వీరిలో మంచి ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను గుర్తించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో టీమును ఎంపిక చేయడం జరుగుతుందని.. జిల్లాస్థాయి టీము త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఛాంపియన్షిప్లో పాల్గొంటుందన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ నిర్వాహకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 276 అర్జీలు స్వీకరించిన జె సి టి నిషాంతి.





**అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరిస్తూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక నిర్వహణ పట్ల అర్జీదా రులలో విశ్వసనీయతను పెంపొందించి సానుకూల ధోరణి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి .నిషా%శీ%తి సూచిం చారు సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయిం ట్ కలెక్టర్, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి ఎం ఝాన్సీరాణి, డిఆర్డి ఏ పిడి డాక్టర్ శివశంకర్ ప్రసాద్, ఎస్ డి సి వి మదన్మోహన్రావు లు అర్జీదారులనుండి సుమారుగా276 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమర్ధ వంతమైన సుపరిపాల నలో భాగంగా ప్రత్యేక చొరవ తో అన్ని వర్గాల పౌరుల ఫిర్యాదులకు మెరుగైన పరిష్కారం చూపేలా పూర్తి పారద ర్శకత జవాబుదా రీతనంతో అధికారులు పనిచేయాలన్నారు ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే పరమావధి గా అధికారులు పనిచే యాలని



ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలపై క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి నూటికి నూరు శాతం ఆమోదయోగ్య మైన పరిష్కార మార్గాలు చూపాలన్నారు.అంతేకాకుండా ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ సమస్యల పరిష్కారం కోసం అర్జీ దారులు పదేపదే తిరగ కుండా వీలైనంత త్వరగా సమస్యలకు పరిష్కారం చూపించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి వి బోసుబాబు, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి వెంకట్రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం ఎస్సీ సురేష్ బాబు, డీఎస్ఓ ఏ పాపారావు, జిల్లా ఉద్యా న అధికారి బి వి రమణ, ఎల్ డి ఎం. వర్మ, జిల్లా మత్స్య శాఖ అధికారి ఎన్ శ్రీనివాస్, డి ఐ పీ ఆర్ ఓ కె లక్ష్మీనారాయ ణ, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ వివిధ శాఖలకు చెందిన అధికారులు సి బ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ఈదరపల్లి లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్, 23**అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామపంచాయతీ లో పోషక ఆహార వేడుకల్లో భాగంగా ఈదరపల్లి గ్రామంలో ఎంపీటీసీ అడపా సత్తిబాబు అధ్యక్షతన సోమవారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ కె.వి.ఎల్.డి.కుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు ఏ విధమైన పోషక ఆహారం తీసుకోవాలి అనేదాని గురించి క్లుప్తంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈదరపల్లి అంగన్వాడి వర్కర్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రెండు మండలాల్లో దంచి కొడుతున్న వర్షం



వై రామవరం/ అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 22 : వై. రామవరం, అడ్డతీగల మండలాల్లోగత రెండు రోజుల నుండిదంచి కొడుతుందని స్థానికులు అంటున్నారు. దప దపాలుగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తుందని, వెంటనే ఎండ వస్తుందని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం ఏజెన్సీ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### డాక్టర్ ఆర్ రమేష్ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ

### ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం అధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ , పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ ప్రారంభోత్సవ వేడుకలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోటరీ బ్లడ్ బ్యాంక్ కు రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఆర్ రమేష్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ ఆర్ రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులను అభినందించారు. ఒక వ్యక్తి రక్తదానం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చు అని, అన్నిటికంటే గొప్ప దానం రక్తదానమని అన్నారు. విద్యార్థులు రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలవండి అని పిలుపునిచ్చారు.అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తామని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎప్పటికప్పుడు రక్తదానం చేస్తూ ఉంటారని అన్నారు. రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గుతున్న ప్రతిసారి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు, డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియప్రియ, ఎల్ దివాకర రావు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### దళిత డాక్టర్ పై ఘటన జరగడం విచారకరం

### నురుకుర్తి రామకృష్ణ (కిట్టు)



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆవేశం లో తన సహనాన్ని కోల్పోవడం చాలా విచారకరం అని ఆయన అన్నారు.రాజకీయాల్లో ఉన్నప్పుడు మనం మాట్లాడే తీరు ప్రజలు ఎప్పుడూ గమనిస్తారని గనుక ఆచితూచి మాట్లాడాలని ఆయన హితవు పలికారు.ఎమ్మెల్యే స్థాయి లో ఉండి అధికారిని పిలిచి సమస్య ని సానుకూలం గా పరిష్కరిస్తే బాగుండేది అని ఆయన అన్నారు .ఏది ఏమయినా ప్రాయశ్చిత్తం చేసుకోడం మంచిదేనని , వెంటనే దళిత డాక్టర్ కి క్షమాపణ చెప్పడం ద్వారా కొంతయినా దళిత సామాజిక వర్గానికి ఉపశమనం కలుగుతుందని వారిని గౌరవించిన వారవుతారని ఆయన అన్నారు.

## వాగు లో గల్లంతేనా మృతదేహాలు లభ్యం





**మారేడుమిల్లి, పెన్ పవర్, సెప్టెంబర్, 23,:-** విహార యాత్రలో విషాద ఛాయలు నింపిన ఘటనలో సోమవారం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి.పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు ఆశ్రమం వైద్య కళాశాల లో ద్వితీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థులు విహార యాత్రకు వచ్చి జలపాతం లో కొట్టుకుని పోయిన సంఘటన విధితమే. అధికార యంత్రాంగం, పోలీస్, రెవెన్యూ, అటవీశాఖ, లు ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించి ఆదివారం రాత్రి పది గంటల వరకు గాలించగా ఎటువంటి ఆచూకీ లభించా లేదు. సోమవారం తిరిగి రెస్కు టీం కాలువ వెంబడి గాలించగా కే. సౌమ్య, ( 20) బి. అమృత (20) మృతదేహాలు లభ్యమయ్యాయి. ఇ రెండు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం రిఫరెల్ ఆసుపత్రి కి తరలించారు. పర్యాటక ప్రాంతాల్లో వర్ష లు తగ్గుముఖం పట్టేవరకు పర్యటక ప్రాంతాలు మూసి వెయ్యాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఇప్పటికి ఆదేశాలు జారీ చేసారు.

## చిన్నారి వైద్యానికి గుడ్ సీడ్ పౌండర్

## రమణారావు ఆర్ధిక సాయం .




**ఉప్పలగుప్తం. పెన్ పవర్ సెప్టెంబర్ 23:**స్థానిక మండలం కూనవరంకు చెందిన వాకపల్లి సూరిబాబు ఏడాది వయసు కలిగిన కుమార్తె సత్యఆదర్శ అనారోగ్యంతో బాధపడుతుంది.విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు చిన్నారి సత్య ఆదర్శ వైద్యానికి ఆర్థిక సాయం అందించారు.సత్య ఆదర్శ తల్లిదండ్రులకు సోమవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు రూ.10 వేల చెక్కును అందజేశారు.ఆర్థిక సాయం అందించిన రమణారావుకు ఈ సందర్భంగా చిన్నారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పెద్దలు
ఊటాల రామాంజనేయులు,కాత్రు కృష్ణ,వాకపల్లి సురేష్ బాబు,గిడ్ల దుర్గాప్రసాద్, జాలెం సతీష్,బడుగు దొరబాబు,పొద్దోకు శ్రీధర్ ఫౌండేషన్ సభ్యులు పరమట రాజేష్,కుంచే అర్జున్,పోలినాటి భీమేష్,దోనిపాటి రాంబాబు, ఉంద్రు రాజు ( జోసెఫ్), నాగాబత్తుల రాజ్ కుమార్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వీడి అవగాహన పెంచుకోండి

### ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**అపోహలు వీడి అవగాహన పెంచుకోవడం ద్వారా ఎయిడ్స్ మహమ్మారిని నియంత్రించవచ్చునని చేంజెస్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ దాసరి దుర్గ భవాని అన్నారు. సోమవారంకాకినాడ జిల్లా గాటి హాట్స్పాట్ నందు మీకు తెలుసా..? ఐ ఇ సి క్యాంపెయిన్ 2024 భాగంగా కాకినాడ చేంజెస్ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ లైంగిక వ్యాధులపై అవగాహన కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణలో హైరిస్క్ ఏరియాలో లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహన నిగ్రహ శక్తి ఏ విధంగా పెంపొందించుకోవాలో అనే అంశాలపై ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతైనా ఉంది అని ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గ భవాని అన్నారు. కమ్యూనిటీ సభ్యులకు హెచ్ఐవి ఎయిడ్స్ ఏ విధంగా వ్యాపిస్తుంది నివారణ మార్గాలు, హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహలు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి ఉన్న చికిత్స విధానాలు హెచ్ఐవి ఎయిడ్స్ విషయంలో తెలుసుకోవడానికి ఉన్న నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్1097 గురించి వివరించడం జరిగింది. ఈ ఐ ఇ సి క్యాంపెయిన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పుష్పా కుమారి అదేశాలు మేరకు జరుగుతున్నాయని భవాని తెలిపారు. ఇప్పటివరకు 24 క్యాంపెయిన్స్ జరిగాయని ఇంకా రాబోయే రోజుల్లో మరో 16 క్యాంపెయిన్స్ చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని అని ప్రాజెక్ట్ మేనేజర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గాటి చేంజెస్ కమ్యూనిటీ సభ్యులు, డ్వాక్రా సిఓ అరుణ, డ్వాక్రా లీడర్స్, ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గాభవాని చేంజెస్ సిబ్బంది ఏ యన్ యమ్ సునీత, నాగదుర్గ, పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 75 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను,సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని,ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ ఎస్.గౌరి శంకర్, మహిళా ఎస్సై శ్రీమతి లక్ష్మికాంతం,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ ను కలసిన జనసేన నాయకులు.



**పి గన్నవరం పెన్ పవర్ సెప్టెంబర్ 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను యర్రం శెట్టి వారి పాలెం గ్రామ జనసేన నాయకులు యర్రం శెట్టి వీరాస్వామి నాయుడు, అడపా సత్యనారాయణ మేడిది పరంధామయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంయొక్క సమస్యలను మంత్రికి వివరించారు

## సర్పంచ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం

## సామాజిక తనిఖీ గ్రామ సభ.



అల్లవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 23ెంట్రుకోన గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షుత న ఎన్ ఆర్ జిఎస్
ప్రత్యేక అధికారులు సమక్షంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామజిక తనిఖీ గ్రామసభ జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతు జరిగిన ఆర్థిక సంవత్సరం సంబంధించి మన గ్రామం నకు ప్రభుత్వం నుంచి వచ్చిన వర్క్ను ప్రత్యేక అధికారి ద్వారా సామజిక తనిఖీ చేయటం జరిగింది. మేట్స్, కూలీలు 100 రోజులు పని దినాలు ను సక్రమంగా ఉపయోగించుకోవాలని మీరు ఎక్కువ మంది ఎక్కువ పని దినాలు ఉపయోగించుకుంటే గ్రామనానికి ఎక్కువ గ్రాంట్స్ వస్తాయని సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ తెలియపరిచారు. ఈ కార్యక్రమం ఎన్ ఆర్ జిఎస్ అధికారులు, సెక్రటరీ జ్యోతి ప్రియా , పంచాయతీ పాలక వర్గం సభ్యులు, సచివాలయం ఉద్యోగస్తులు, హెల్త్ డిపార్ట్మెంట్, గ్రామ పెద్దలు, ఫీల్డ్ అసిస్టెంట్, మేట్స్, కూలీలు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు చిన్నారులపై అఘాయిత్యాల నిరోధానికి చర్యలు

### జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్

### విజయభారతి సాయిని

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ,సెప్టెంబర్ 23:**మహిళలు, చిన్నారులపై జరుగుచున్న అఘాయిత్యాల నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయని అన్నారు. సోమవారం తాడేపల్లిగూడెం నిట్ కళాశాల సెమినార్ హాల్ లో స్పందన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పని ప్రదేశాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత అనే అంశంపై నిర్వహించిన చర్చ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభారతి సాయిని మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి అఘాయిత్యాలు జరగకుండా పని ప్రదేశాలు, పరిశ్రమలు, పాఠశాలలు, వసతి గృహాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు. అఘాయిత్యాల కేసులు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయని, సత్వర చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందన్నారు. మహిళలు, చిన్నారులు, బాలురు, ట్రాన్స్ జెండర్స్ పై జరుగుతున్న అఘాయిత్యా లను సంబంధిత శాఖలు సమన్వయంతో వారికి న్యాయం అందించడానికి, సత్వర ఆర్థిక సాయం అందించడంలో తోడ్పాటుని వ్వాలన్నారు. ప్రతి సంస్థలోనూ మహిళల భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించి అనుమాన స్పందనంగా ఉన్న వ్యక్తులను



అదుపులోకి తీసుకుని విచారిస్తే ఆటకాయిలు, పోకిరీలు రాత్రి సమయాల్లో విచ్చలవిడిగా తిరగకుండా ఉంటారన్నారు. కుటుంబ వ్యవస్థలో సరైన పెంపకం లేకపోతే సమాజంలో సంఘ వ్యతిరేక వ్యక్తులుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి తల్లిదండ్రులు సామాజిక బాధ్యతగా ఆడవారిపై గౌరవ భావాలు పెంపొందించేలా పిల్లలను పెంచాలన్నారు. స్త్రీలు పురుషులు వేరు కాదు సమానమన్నారు. 1993 నుండి ఒక లక్షా 68 వేల కంపెనీల్లో స్త్రీలపై లైంగిక వేధింపులు జరిగినట్లు కేసులు నమోదు అయ్యాయన్నారు. అలాంటి వారికి ఆరు కోట్ల యాభై లక్షలు రూపాయలను బాధితులకు పరిహారంగా అందజేయడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో దాదాపు 48 శాతం స్త్రీలు అక్షరాస్యులు ఉన్నారని రాను రాను ఇంకా మహిళలు ముందుకు వెళ్తారని అన్నారు. సైన్సు టెక్నాలజీ లో పబ్లిక్ సర్వీస్ లో 34 శాతం, కార్మిక రంగంలో 37 శాతం ఉన్నారన్నారు. ఇస్రోలో ప్రధాన పాత్ర పోషించింది ఒక మహిళ నని గుర్తు చేశారు. ప్రధానమంత్రి ముద్ర యోజన మహిళలకు బాగా ఉపయోగపడుతుంద ని అన్నారు. మహిళలు ఖర్చులకు రుణాలు స్వీకరించడంలో పురుషుల కన్నా స్త్రీలు ముందు ఉన్నారని ఆమె అన్నారు. నిష్ణాత్తులు, విజ్ఞానవంతులు ఇచ్చిన అభిప్రాయాలను ఒక నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని విజయ భారతి సాయిని అన్నారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కళాశాలలో, సంస్థలలో కౌన్సిలింగ్ ఇచ్చే ప్రొఫెసర్లను నియమించాలన్నారు. స్త్రీలపై అఘాయిత్యాలు జరగకుండా షార్ట్ ఫిలింలో అడ్వర్టైజ్మెంట్ ల ద్వారా సంస్థల్లోనూ, కాలేజీల్లోనూ, బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించడం ద్వారా అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. స్పందన ఫౌండేషన్ భోగిరెడ్డి ఆదిలక్ష్మి, నిట్ కళాశాల రిజిస్ట్రర్ దినేష్ శంకర్ రెడ్డి, హార్టికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ కరుణశ్రీ, స్త్రీలపై జరిగే వివక్షతలపై మాట్లాడారు. రవీంద్ర భారతి, డివైఈవో బాపయ్య శర్మ, అడ్వకేట్ శ్యాంప్రసాద్, ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజ, డాక్టర్ చిట్యాల సురేంద్ర, ఎన్ఐటి ప్రొఫెసర్ కార్తీక శర్మ, విద్యార్థులు, వివిధ సంస్థలకు చెందిన వారు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పరిష్కారం చూపాలి

### - కమిషనర్ భావన

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా వచ్చిన ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని, అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కమిషనర్ భావన నిర్వహించారు.డయల్ యువర్ కమిషనర్ ద్వారా ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, యూపీఏ విభాగాలకు సంబంధించి పలువురు ఫోన్ ద్వారా సమస్యలు విన్నవించారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ భావన అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. అనంతరం




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో భాగంగా నరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా ప్రజల నుంచి కమిషనర్ భావన వినతులు స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్ కు 11 మంది వివిధ సమస్యలపై ఫోన్లు చేశారు.
అలాగే ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలోను పలువురు వివిధ సమస్యలపై వినతులు అందజేశారు. వాటిలో ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, యూపీఏ, రెవెన్యూ విభాగానికి సంబంధించిన వినతులు ప్రజల నుంచి అందాయి. వాటిని స్వయంగా తీసుకొని వాటి పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దరఖాస్తుకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. పరిష్కారమైన సమస్యలకు సంబంధించి సంబంధిత దరఖాస్తుదారునికి సమాచారం కూడా ఇవ్వాలన్నారు. ఆయా దరఖాస్తుల ప్రగతిపై ప్రతివారం సమీక్షిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోనూ సంక్షేమం అభివృద్ధికి రెక్కలు

### ఇది మంచి ప్రభుత్వం

### కార్యక్రమంలో కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ సెప్టెంబర్ 23 :**ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రజా పాలన సాగితో%శీ%దని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.
జగన్నాధపురం ఎన్టీఆర్ నగర్ నందు సోమవారం ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జరిగిన వంద రోజుల్లో ఏం జరిగిందో జరుగుతుందో ప్రజలు కూడా తెలుసుకోవలసిన అవసరం ఉందని, గత వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వకం వల్ల రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం అయిపోయాయని, వాటన్నిటిని గాడిలో పెడుతూ కూటమి ప్రభుత్వం అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని గాడిలో పెడుతుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేసిన మొట్టమొదటి పని పెంచి ఇస్తానన్న పెన్షన్ 3000 రూపాయల నుండి 4000 రూపాయలకి పెంచి ఏ నెల నుంచి అయితే ఇస్తాను అన్నారో ఆ మూడు నెలలు కలిపి మొత్తం 7000 రూపాయలు అందించారని, గత ప్రభుత్వం మీ ఆస్తిపై హక్కులను



హరిస్తూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకువచ్చిందని, తద్వారా ఆస్తి హక్కు పత్రాలను ప్రభుత్వ స్వాధీనంలో ఉంచుకుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ఆస్తి హక్కులకు భంగం కలగకుండా యధావిధిగా కొనసాగించేలా ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసిందని, నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసిందని, పేద వాడికి ఐదు రూపాయలకే మంచి భోజనం అందించేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని, ఇది మంచి ప్రభుత్వం



మనందరి ప్రభుత్వమని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ మనోహర్, సెక్రటరీ ఏసుబాబు, ఎమ్మార్వో జితేంద్ర, టిపిఆర్వో శైలజ, హౌసింగ్ ,స్మార్ట్ సిటీ అధికారులు ఎలక్ట్రికల్ ఏఈ చక్రపాణి, నాయకులు మల్లిపూడి వీరు, పంతాడి రాజు, రహీమ్, గొరుసు దుర్గారావు, మల్లాడి జాన్ వేస్లీ, ఆరదాడి శివ, అంగాడి దుర్గారావు, మల్లాడి చిన్నా, కొనాడ ప్రకాష్, చింతపల్లి తాతారావు, చొక్కా గిరి, తదితరులు పాల్గున్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా అధికారులు పరిష్కారాలు చూపాలి. కలెక్టర్

**ఆత్రేయపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీకి నిబంధనల మేరకు అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు సోమవారం మండల స్థాయిలో స్థానిక మండల పరిషత్ అభి వృద్ధి కార్యా లయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారుగా 99 అర్జీలను అర్జీదారుల నుండి రాత పూర్వకంగా స్వీకరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఆన్లైన్ కార్యక్రమా న్ని రూపకల్పన చేసిందని ఆ దిశగా ప్రతి అధికారి ఆన్లైన్ లాగిన్ ద్వారా అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సంపూర్ణం గా విచారించి సంతృప్తి కరస్థాయిలో పరిష్కరిం చాలని ఆదేశించారు. అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా ప్రతి అధికారి ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా ఈ యొక్క సమస్య లను పరిష్కరించి తీసుకున్న చర్యలను తమకు నివే దించాలని ఆదేశించారు. తదుపరి జిల్లా స్థాయిలో కూడా పరిష్కార సరళిపై పూర్తిగా సమీక్షించడం జరుగుతుందని ఆయన స్పష్టం



చేశారు. ప్రతి శాఖ అధికారి నిబద్ధతతో క్షేత్ర స్థాయిలో అర్జీల క్షుణ్ణంగా విచా రించి తగు పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఒకసారి అందిన అర్జీ మరలా మరలా అదే అంశంపై పునరావరాతం కాకుండా అధికారులు చర్య లు చేపట్టాలన్నారు. అర్జీదా రుల సమస్యలను సావధా నంగా ఉంటూ వారి యొక్క సమస్యకు సూటిగా పరిష్కార మార్గాలు చూపాలని ఆయన స్పష్టం



చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు గైకొనడం జరుగు తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ రెవిన్యూ అధికారి జి వి సత్యనారాయణ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, తాసిల్దార్ టి ఆర్ రాజేశ్వరరావు డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు సర్పంచ్ జి సుధా రాజు తదితరులు పాల్గొన్నారు.

## సందడిగా 'ఇది మంచి ప్రభుత్వం'



**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :** తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి పాలనకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమం పెద్దాపురం పట్టణ పరిధిలోని 19 వ వార్డులో సోమవారం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయ, ఇతర శాఖల ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు వివరించారు. తర్వాత ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి జనం నుంచి వినతులు స్వీకరించి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.వి. పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో వృద్ధులకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తుల భద్రత కల్పించామని పేర్కొన్నారు. నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ప్రకటన, అనేక మంది పేదల ఆకలి తీర్చుతున్న అన్న క్యాంటీన్ల ఏర్పాటు జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకున్నామని, వరదల సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు చేపడుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, ఎలక్షన్ అబ్జర్వర్ బొల్లా వెంకటరమణ, భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ కన్వీనర్ విత్తనాల వెంకటరమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబరు 23 : పట్టణ పరిధిలోని స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో గత మూడురోజులుగా నిర్వహించిన సీబీఎస్ఈ క్లస్టర్ - 7 టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల డైరెక్టర్ సీహెచ్ విజయ్ ప్రకాష్ తెలిపారు. అలాగే వచ్చే నెలలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. గెలుపొందిన విజేతలను కోచ్ లు వేణు, శ్రీరామ్, పాఠశాల జాయింట్ సెక్రటరీ చిట్టూరి సమీర. సీనియర్ ప్రిన్సిపాల్ యంవీవీఎస్ మూర్తి, అకడమిక్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు వీరే...
అండర్ -14 బాలికల విభాగంలో నయన కొల్లి (కెప్టెన్), గీతాంజలి భైరవి, బాలుర విభాగంలో టి. సాయిశర్వణ్ (కెప్టెన్), ఏ.సృజన్, వేద్ తివారి, అభిక్భట్టాచార్య, అండర్ - 17 బాలుర విభాగంలో డి.ప్రహర్ష (కెప్టెన్), వెంకయ్యనాయుడు, గీతేష్, ఆయుష్మాన్ కాంస్య పతకాలను సాధించారు. అండర్ - 17 బాలికల విభాగంలో ఏ. శాంతిజ్యోతి (కెప్టెన్), మౌపర్ణదాస్, సీహెచ్ సాయిశృతి. డి. నిషితసాయి, బాలుర విభాగంలో స్వర్ణం పతకాలను సాధించారు. అండర్ - 19 బాలికల విభాగంలో టి. సాయి సుదీక్ష (కెప్టెన్), ఎం. దర్శిక, ధరణీ శ్రీకార్తికేయ, జాన్ రెజినా, బాలుర విభాగంలో పి. అశ్విన్, సీహెచ్ విజయ్ ధర్, టీఎన్ఎస్ విఖ్యాత్, ఎం. వెంకట ధనుష్ స్వర్ణ పతకాలను సాధించారని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం



గంగవరం/ రంపచోడవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 23 : ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్ట.సింహాచలం, ఐటీడీఏ ఏపీఓ జనరల్ డి ఎన్ వి రమణ నిర్వహించారు, ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట. సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలోని ఈవారం వివిధ సమస్యలపై 90 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలం చింతలపూడి పంచాయతీలోని కన్నేరు కాలువపై వంతెన పనులు పూర్తి చేయాలని అదేవిధంగా చింత కొయ్య జంక్షన్ నుండి కొత్తూరు గ్రామం వరకు నాలుగు కిలోమీటర్లకు మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని చింతలపూడి పంచాయతీ సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, పల్లాల మంగిరెడ్డి, కత్తుల సుగ్గి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ఆకూరు గ్రామంలోని సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, స్కూల్ భవనమునకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రానికి మరమ్మతులు చేయించాలని, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, బాత్రూం ఏర్పాటు చేయాలని ఆకూరు గ్రామానికి చెందిన పల్లాల మాధవరెడ్డి, సోయం గంగన్నదొర దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీలోని దెబ్బవలస గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి వ్యవసాయం తీసుకుంటున్న మూడు కుటుంబాలకు సంబంధించిన సుమారు 20 ఎకరాలకు పట్టాలు మంజూరు చేయాలని నెల్లూరి రామిరెడ్డి, ముర్ల రామిరెడ్డి, నెల్లూరి సుధా దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలం కానీవాడు పంచాయతీలోని పెద్దలోవ వీధి గ్రామంలో 3500 రబ్బరు మొక్కలకు రబ్బర్ పాలు ప్రాసెసింగ్ చేసుకొనుటకు ప్రాసెసింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని పి. తమ్మిరెడ్డి, పి. బాలు రెడ్డి, పి. మంగిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. వై రామవరం మండలంలోని కొత్తూరు గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని, కొత్తూరు నుండి బొడ్డగుంట వరకు నాలుగు కిలోమీటర్లకు రహదారి ఏర్పాటు చేయాలని కుండ్ల.దేవి రెడ్డి, రేవుల బొౖరంరెడ్డి, కత్తుల శ్రీరామ్ రెడ్డి దరఖాస్తు సమర్పించారు. ఈకార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె. దేవేంద్రుడు , డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ బాబురావు, తాసిల్దార్ కృష్ణ జ్యోతి, వెలుగు ఏపిడి ఎ.శ్రీనివాస రావు, డాక్టర్ ఇందిరా,డియల్ డి ఓ కె.కోటేశ్వరరావు, పి హెచ్ ఓ చిట్టిబాబు, పి ఎ ఓ యల్. రాంబాబు, ఏడిఏ సిహెచ్ కెవి చౌదరి, ఎం పి హెచ్ ఓ పీటర్, ఎష్టిఓ బాలాజీ, సూపండెంట్ బి. కిషోర్, ఏటి డబ్ల్యు ఓ రామ తులసి, ఈవో పీ ఆర్ అండ్ ఆర్ డి జాన్ విల్టన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. డేవిడ్ రాజ్, ఎండి. యూసఫ్, రవికుమార్,సుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు,ఉపాధి హామీ పథకం ఎపిడి జి.శ్రీనివాసరావు ,సిడిపిఓ సంధ్యారాణి, ఏఎంఓ సి. శ్రీహరి ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాజేంద్ర బాబు, మల్లికార్జునరావు,స్వామి, లీగల్ సెల్ న్యాయవాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు,

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కడలి వెంకటేశ్వరరావు హఠాన్మరణం

### -మాజీ ఎంపీ మార్గాని భరత్, డాక్టర్ గూడూరు శ్రీనివాస్ సంతాపం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23 :**రాజమహేంద్రవరానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ బీసీ నాయకుడు కడలి వెంకటేశ్వరరావు (52)హఠాన్మరణం చెందారు. గత రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం కన్నుమూశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కీలక అనుచరుడుగా వ్యవహరించిన ఆయన మరణాన్ని వైసీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. మాజీ ఎంపీ భరత్ రామ్ సహకారంతో పార్టీని ముందుకు తీసుకువెళ్లేందుకు బీసీలను కూడగట్టి ఐక్యంగా పనిచేసేవారు. రాజకీయాలపై ఉన్న ఆసక్తితో ఉపాధ్యాయ వృత్తిని స్వచ్ఛందంగా వదిలేసి 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి మార్గాని భరత్ రామ్ ముఖ్య అనుచరుడిగా పనిచేశారు.
ఆయన మరణ వార్త తెలుసుకున్న రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, వైసీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితర నాయకులు హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కడలి వెంకటేశ్వరరావు మృతదేహాన్ని స్థానిక రెహమత్ నగర్ లో ఉన్న ఆయన నివాసానికి తరలించారు. మంగళవారం రాజమండ్రి లో అంత్యక్రియలు నిర్వహిస్తారు.

## పడాల మృతికి ప్రెస్ క్లబ్ సంతాపం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** కోస్తా సమయం సంపాదకులు సీనియర్ పాత్రికేయులు పడాల వీరభద్రరావు మృతికి సంతాపంగా సోమవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సారధి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు సంతాప సభ నిర్వహించారు. సభ ప్రారంభంలో ముందుగా పడాల వీరభద్రరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో అధ్యక్షులు సారధి మాట్లాడుతూ పడాల వీరభద్రరావు మృతి రాజమండ్రి పాత్రికేయ లోకానికి తీరనిలోటని ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేమని ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమైన విషయని పడాల కుటుంబానికి ప్రెస్ క్లబ్ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణ కుమార్, మండేల శ్రీరామ్ మూర్తి, శైలేంద్ర, శ్రీనివాస్ యాదవ్, రమేష్ రాజా, సారధి, రాము,రత్నకిషోర్, సోమరాజు, గోపి, ఫోటోగ్రాఫర్ సత్యనారాయణ, రాజమహేంద్రి విద్యాసంస్థలు అధినేత టీకే విశ్వేశ్వర్ రెడ్డి, కోస్తా సమయం ఉపసంపాదకులు చీకట్ల శివన్నారాయణ, యర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలన పై ప్రజలు సంతృప్తి

### బిటిడిపీ నేత గుబ్బల ఏసురాజు



కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్23: రాష్ట్ర ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించడంలో నిరంతరం కృషి చేస్తుందని టిడిపి నేత గుబ్బల యేసు రాజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుబ్బల యేసు రాజు, కూటమి నాయకులు ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించి, స్టిక్కర్లను ఇంటి గోడలపై అతికించారు. ఈ సందర్భంగా యేసు రాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలన పై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అలాగే నేడు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గొల్లపాలెం తెల్లారి శెట్టి వారి కళ్యాణ మండపంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసన శెట్టి సుభాష్ హాజరవుతున్నట్లు గుబ్బల మీడియాకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక, పిల్లారి శెట్టి రాంబాబు,హరి, అంగర శ్రీను, ధరణి, మాత నాగరాజు, పంపన రామకృష్ణ, సలపాక మాజీ సర్పంచ్ గుండా విష్ణు చక్రం, బొమ్మిడి సోమలమ్మ, చిన్న డాక్టర్, పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు, జహంగీర్, వీఆర్వో రామలక్ష్మి, శ్రావణి, రమ్య , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరంలో 30న జాబ్ మేళా



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** రంపచోడవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో కట్ట సింహాచలం సోమవారం తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ మేళా జరుగుతుందన్నారు. డిగ్రీ వరకు చదివిన యువతీ, యువకులు తమ సర్టిఫికెట్స్తో ఆ రోజు ఉదయం 10 గంటలకు హాజరుకావాలన్నారు. ఎంపికైన వారికి 4 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ మేరకు మేళాకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు ఆనందబాబు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

## ఏపీని అభివృద్ధి వైపు నడిపిస్తున్నది

## కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే పితాని



**పెనుమంత్ర, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**ఆంధ్రప్రదేశ్ ను అప్పు లేకుండా అడుగైనా ముందుకు వేయని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి గడిచేది కాదని అటువంటి ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గం ఆచంట మండలం కోడేరు,వల్లూరు గ్రామాల్లో 100 రోజుల పాలన సందర్భంగా నిర్వహించిన ప్రజా వేదికలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిధులు తీసుకురావడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే అభివృద్ధివైపు అడుగులు పడుతున్నాయని గుర్తు చేశారు. 100 రోజుల కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యతని ఇచ్చారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రైతులకు చెల్లించవలసిన ధాన్యం సొమ్ము చెల్లింపు, పింఛన్ల పెంపుతో ఎన్టీఆర్ భరోసా, దీపావళి నుండి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం మంచి పథకాలను అమలు చేస్తూనే ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. అధ్వానంగా ఉన్న రహదారుల అభివృద్ధి ప్రాధాన్యత ఇస్తూ ప్రతిపాదనలు పంపించామని డిసెంబర్ తర్వాత రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. కక్షపూరిత పాలనక స్వస్తి పలికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలపై ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి,వైస్ ఎంపీపీ ఎర్రగొప్పుల నాగరాజు , తాళం శ్రీనివాసు ఏం.పి.టి.సి లు ఆరుమిల్లి సుబ్బారావు సర్పంచ్ లు నెలపూడి బేబీ రామ మోహన్ ,పెచ్చేట్టి కనక దుర్గా ఉప సర్పంచ్ లు గెద్దాడ శ్రీనివాసరావు ,గణేశుల సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేత మీరయ్య జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, మండల ఇంచార్జ్ తాసిల్దార్ డి సంధ్య, ఎంపీడీవో పి నరసింహ ప్రసాద్,తమ్మినీడి ప్రసాద్ ,మాజీ సర్పంచ్ లు పెచ్చేట్టి సుబ్రహ్మణ్యం,పెచ్చేట్టి సత్యనారాయణ ,బండారు ముత్యాలు , జనసేన బిజెపి టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థములు అందించడానికి చర్యలు తీసుకొంటున్నాం--కమిషనర్ కేతన్ గార్గ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** వివిధ మాధ్యమాల ద్వారా ఆహార పదార్థములు తయారి మరియు విక్రయ కేంద్రములైన హోటళ్ళు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్ట్లు, మొబైల్ కేంటిన్లలో నాణ్యమైన ఆహారా పదార్థములు లభించుట లేదని వివిధ మాధ్యమాల ద్వారా ఫిర్యాదులు వచ్చుచున్న నేపథ్యంలో "ఈట్ రైట్ కాంపెయిన్" పేరిట నగరపాలక సంస్థ శానిటరీ సూపర్వైజరు, శానిటరీ యిన్స్పెక్టర్లు మరియు ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆధ్వర్యంలో 3 కమిటీలు ఏర్పాటు చేసి నగరంలో ఈనెల 16 నుండి ప్రారంభించామని యిప్పటివరకు నగరంలో ముఖ్య ప్రాంతాలైన దేవిచౌక్, కంబాలచెరువు, ఈట్ స్ట్రీట్, జి.ఎన్.టి. రోడ్, జె.ఎన్.రోడ్ మరియు ఆర్.టి.సి. కాంప్లెక్సు రోడ్ లలో విక్రయ కేంద్రాలపై దృష్టి సారించామని అన్నారు. అలాగే ప్రధానమైన హొటళ్ళు, రెస్టారెంట్లను కూడా తనిఖీ చేయడం జరిగిందని, కొన్ని పెద్ద హొటళ్ళలో కూడా అపరిశుభ్ర వాతావరణం ఉన్నదని వాటిని సరిచూసుకోవలసినదిగా నోటీసులు యిచ్చామన్నారు. మరికొన్ని చోట్ల నిల్వ ఆహార పదార్థములను గుర్తించామన్నారు. ఈ విషయమై 10 హొటళ్ళకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, 2 చోట్ల శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపామన్నారు. ఈ సందర్భములోనే ప్లాస్టిక్ వినియోగము తగ్గించడానికి కూడా కృషి చేస్తున్నామని, ముందుగా ఆహార విక్రయ కేంద్రాల వారిని అప్రమత్తం చేసామని, అపరిశుభ్ర వాతావరణం కలిగియున్న హొటళ్ళ వారి నుండి రూ.17,500/- లు అపరాధ రుసుము వసూలు చేసామని తెలియచేసారు. కమిటీలు మరింత జవాబుదారీ తనంతో పరిచేసే నగర ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థములు అందించేందుకు కృషి చేయాలని అదేశించారు.

## సమాజంలో పండగలు ఐకమత్యానికి ప్రతీకలు.



ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23: సమాజంలో నిర్వహిస్తున్న పండుగలు ఐక్యమత్యానికి ప్రతీకలని నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. స్థానిక లింగవరం కాలనీ జె.వి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే దసరా మహోత్సవాలకు సోమవారం ఆమె రాటవేసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ఏదో వ్యాపకంతో సతమతమయ్యే మానవ జీవితానికి పండుగలు ఆటవిడుపుగా పనిచేస్తాయన్నారు. నిత్యం కష్టపడే వ్యక్తికి సమాజంలో కొన్ని రోజులు పాటు ఆధ్యాత్మిక చింతన ద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఉంటారని అన్నారు. సమాజంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలు, దేవీ నవరాత్రులు ఎలా అన్ని పండుగలు అన్ని సామాజిక వర్గాలను ఐక్యం చేయడంతో పాటు, సమాజ ఐక్యతను చాటుతాయి అన్నారు. మనిషికి . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అలమండ చలమయ్య, మాజీ కౌన్సిలర్ జువ్వెన వీర రాఘవమ్మ, జె.వి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ జువ్విన వీర్రాజు, ముత్యాల రాజేశ్వరి, భక్తులు పాల్గొన్నారు.

## ఆదర్శలో జాతీయ ఔషధ భద్రత వారోత్సవాలు








### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**గంగవరం /గోకవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**జాతీయ నాలుగవ ఔషధ భద్రత వారోత్సవాలు కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఘనంగా జరిగాయి. ఈ వారోత్సవాలు ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కనకరాజు, కార్యదర్శి నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఔషధ రంగంలోని పలు అంశాలను నిష్ణాతుల నుండి తెలుసుకున్నారు. ఈ వారోత్సవాలు ఈనెల 17న ప్రారంభం కాగా మొదటి రోజు మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎలా ఎదుర్కోవాలి ఎలా నివారించాలి అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. రెండవ రోజు నేటి ఆహార విధానం వివిధ మందుల వల్ల కలిగే పరిణామాలు అనే అంశంపై చర్చ జరిగింది. మూడవరోజు జాతీయ ఔషధ భద్రత రంగంలో వివిధ ఉద్యోగ అవకాశాలపై డాక్టర్ కిరణ్ కుమార్ విద్యార్థులకు సవివరంగా వివరించారు. నాలుగవ రోజు రోగులకు మందులపై అవగాహన కార్యక్రమం, 5వ రోజు ఆదర్శ విద్యార్థులకు మందుల పరిజ్ఞానం పై క్విజ్ పోటీలు, ఆరవ రోజు సందీప్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బంగారు నాగరాజు జిబ్రా చాపల పై మందులు పరిశోధన గురించి వివరించారు .వారోత్సవాలు చివరిరోజైనా సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి రాజమహేంద్రవరం చంద్రకళ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రోగిపై ఎన్ని రకములుగా మందులు ఎలా పనిచేస్తాయో వివరించారు. అలాగే చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ జ్ఞానానికి సమాచారానికి మధ్య ఉన్న వ్యత్యాసం గురించి వివరించారు. అనంతరం డాక్టర్ విశ్వనాథను కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానించింది .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధ రావు, వైస్ ప్రిన్సిపల్ సుజని, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,అధ్యాపక బృందం డాక్టర్ గణేష్ ,డాక్టర్ పైడిరాజు, కామేష్, ప్రేమ్ కుమార్, వలసరెడ్డి, సంకీర్తన, భార్గవి ,దీపిక, రామలక్ష్మి ,దీప్తి, స్వర్ణ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 39 అర్జీల స్వీకరణ

### -జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని ఎస్పీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు.జిల్లా ఎస్పీ కిషోర్ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 39 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ (ఎస్.బి) అనసూరి శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగవరంలో ఇది మంచి ప్రభుత్వం





**గంగవరం ,పెన్ పవర్, సెప్టెంబర్ 23:**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మండల కేంద్రమైన గంగవరంలో సర్పంచ్ కలుముల అక్కమ్మ ,మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ, జనసేన అధ్యక్షుడు కే సిద్దు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రభుత్వం గత వంద రోజులుగా చేపట్టిన పలు సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గణేష్, సత్యనారాయణ, రెహనా తదితరులు పాల్గొన్నారు.

## బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** బాలలతో పని చేయిస్తే కఠిన చర్యలు తప్పవని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వి శేఖర్ సోమవారం తెలిపారు. స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ బాలలతో పనిచేయించిన వ్యాపార, వాణిజ్య సంస్థలపై లేబర్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు . ఏలేశ్వరం లేబర్ ఆఫీస్ పరిధిలోగల ఏలేశ్వరం, ప్రతిపాడు, శంఖవరం, రౌతులపూడి నాలుగు మండలాల్లోని ప్రతి ఒక్క వ్యాపార సంస్థ తప్పకుండా లేబర్ లైసెన్స్ పొంది ఉండాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు, రోజువారి కూలీలు, పళ్ళ దుకాణదారులు తమ పేర్లను అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో నమోదు చేయించుకుని ప్రభుత్వము నుండి వచ్చే పథకాలను లబ్ధిని పొందాలని కోరారు. కొత్తగా నిర్మిస్తున్న భవన సముదాయ యజమానులు ఒక శాతం లేబర్ సెస్ తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం ఏలేశ్వరం లేబర్ ఆఫీస్ లో స్వయంగా సంప్రదించాలని వ్యాపార సంస్థలకు సూచించారు

## నేడు ఆరుగొలనులో ఇది మంచి ప్రభుత్వం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరుగుతుందని సర్పంచి పీతల బుచ్చిబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో బిల్లులు పడని హౌసింగ్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడతారనారు. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాలకు చెందిన లబ్ధిదారులు 2014-2019 సంవత్సరాల మధ్య బిల్లులు పడని హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. రెండు మండలాలకు చెందిన లబ్ధిదారులంతా హాజరై తమ సమస్యలు చెప్పుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వలవల బాబ్జి, బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీ తదితరులు పాల్గొన నున్నారు. పెంటపాడు తాడేపల్లిగూడెం మండలాల సర్పంచులు ఎంపీటీసీలు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఇందులో పాల్గొనాలని బుచ్చిబాబు కోరారు.

## ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యులపై ఉంది.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి వైద్యుడిపై ఉందని కాకినాడ సిటీ హాస్పటల్ గ్యాస్ట్రో వైద్యులు అల్లు రవికుమార్ అన్నారు . స్థానిక సాయి శుభ రెసిడెన్సి లో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్యామ కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామీణ వైద్యుల సమావేశానికి రవి కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడ్డారని దీంతో గ్యాస్ ట్రబుల్ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామీణ వైద్యులు గ్యాస్టిక్ సమస్య పై అవగాహన కలిగి ఉండాలి అన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వివి కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో మాత్రమే వైద్యం అందించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రోగులను తరలించాలన్నారు. గ్రామీణ వైద్యుల పేరుకు ముందుగానీ వెనుక గాని ఎటువంటి డిగ్రీలు పెట్టకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదిలం బెన్నిబాబు, ఎస్ రామ లక్ష్మణరావు, వై యస్ మూర్తి, ఎం ఎల్ ఎం జనార్ధన్, అతికినశెట్టి తమ్మారావు, అప్పారావు, కోన శ్రీను, జె సతీష్, ఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి మెకానిక్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం





**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**తాళ్ళపూడి, ప్రక్కిలంక శ్రీ లక్ష్మీ గణపతి మెకానిక్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణపతి నవరాత్రులు ముగింపులో భాగంగా సోమవారం సాయంత్రం 6:00 గంటల నుండి భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. రకరకాల పిండి వంటలతో రుచికరమైన కూరలతో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యులు, యువత ఈ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా వడ్డన చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నసమారాధన కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారని తెలియజేశారు.

## కలెక్టర్ ను కలిసిన కొత్త కమిషనర్ కె.వి ఆర్ ఆర్ రాజు.



అమలాపురం టౌన్ పెన్ పవర్ సెప్టెంబర్ 23:స్థానిక పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ గా సోమవారం నాడు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.వి ఆర్ఆర్ రాజు ముందుగా అమలాపురం మున్సిపల్ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మని సత్యనారాయణ,ను అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, అమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావులను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ ఓబీసీ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని జై బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు సోషలిస్ట్ జనత కాంగ్రెస్ కూటమి రాష్ట్ర అధ్యక్షులు గోరింత అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కావున ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కులస్తులకు రిజర్వేషన్ కల్పించాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పలువురు హాజరయ్యారు.

# పేదరికం నిర్మూలించే దిశగా కృషి చేస్తాము మంత్రి సుభాష్ ,ఎంపీ హరీష్ మధూర్.







### పేదరికం నిర్మూలించే దిశగా కృషి చేస్తాము మంత్రి సుభాష్ ,ఎంపీ హరీష్ మధూర్.

**రామచంద్రపురం,/ అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23,** సోమవారం సాయంత్రం రామచంద్రపురం నియోజకవర్గ కే గంగవరం మండలం పామర్రు గ్రామంలో ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెల్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను అందజేశారు. ఎన్డీఏ కూటమి వంద రోజుల్లో చేసిన మంచిని ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గడిచిన వంద రోజుల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీల మేరకు మంచి చేసిందన్నారు.విజయవాడ ను వరద చుట్టుముట్టిన సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి అధికారులు నాయకులను వరద సహాయక చర్యల్లో పాల్గొనేలా ఆదేశించారన్నారు. రాష్ట్ర
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద నమ్మకం పై సుమారు 400 కోట్ల రూపాయలు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు,ప్రజలు తదితరుల నుంచి విరాళాలు అందాయని అది కేవలం ముఖ్యమంత్రిపై ప్రజలకు ఉన్న నమ్మకం తో నే సాధ్యమైందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా 6 కోట్ల రూపాయలు విరాళం ఇచ్చారని గుర్తు చేశారు.

రామచంద్రపురం నియోజకవర్గంలో పేదరికం నిర్మూలించే దిశగా కృషి చేస్తానన్నారు.నియోజక వర్గ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం చేపట్టే విధం గా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.రామచంద్రపురం లో సరైన వైద్య సదుపాయాలు లేక మెరుగైన వైద్యం కోసం కాకినాడకు వెళ్తున్నారని .. కాకినాడలో ఒక పిఆర్ఓ నియమించి ఆరోగ్యశ్రీలో కవరు కాని రోగాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేయించే బాధ్యత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. పామర్రు గ్రామంలో రోడ్లు డ్రైన్లు బాగు చేస్తామన్నారు.
అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ..
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వంద రోజులు పాలన పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడానికి ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి తొలి సంతకం మెగా డిఎస్సి దస్త్రంపై చేశారన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతినెలా ఒకటో తారీఖున పింఛన్ ను ఇంటికి వచ్చి అందిస్తున్నామని.. ఒకవేళ ఒకటవ తారీఖున ప్రభుత్వ సెలవు అయితే ముందు రోజే పెన్షన్ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో ఒకటో తారీకు ని జీతమందిస్తున్నామని తెలిపారు. గడిచిన మూడు నెలల్లో పేదవాడికి పూటకి ఐదు రూపాయలకే భోజనం అందించే అన్న క్యాంటీన్లను 168 పునర్ ప్రారంభించామని పేర్కొన్నారు. రామచంద్రాపురంలో కూడా ఒక అన్న క్యాంటీన్ ప్రారంభించామని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి చేయడానికి తొలి బడ్జెట్ లోనే 15 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేత మంజూరు చేయించామన్నారు. పోలవరం నిర్మాణానికి 12,000 కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని.. రెండు మూడు రోజుల్లో సుమారు 3000 కోట్ల రూపాయలు స్టీల్ ప్లాంట్ కి కేటాయించి స్టీల్ ప్లాంట్ పూర్తిగా ఫంక్షన్ ఇన్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఓఎన్జిసి వేదాంత గేయిల్ తదితర సంస్థల్లో కోనసీమ జిల్లా వాసులకి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపామని పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పూర్తి చేస్తామని.. కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ కి అనుసంధానంగా రోడ్డు మార్గం కూడా గోదావరి నదిపై ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాను బంగారు కోనసీమ జిల్లాగా అభివృద్ధి చేసే బాధ్యత ఎంపీ తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పిడి డ్వామా మధుసూదన్, కే గంగవరం తహసిల్దార్ సూర్యారావు, పామర్రు సర్పంచ్ వాసంశెట్టి వెంకట దుర్గ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** 23వ వార్డు షిరిడి సాయి పబ్లిక్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం సమావేశంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ దేవుడితో కూడా వ్యాపారం చేశారని, ప్రసాదం కల్తీ చేసినవారికి పుట్టగతులు ఉండవనారు. లడ్డూ తయారీలో కల్తీ జరగడంపై స్థానికంగా ఉన్న ఆలయాల్లో శాంతి హోమాలు చేయించడం, అలాగే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేయించడం, అలాగే భక్తుల్లో భగవంతుని పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.లక్షల కోట్లు అప్పులు చేశారని, కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ తీయడం ద్వారా గత పాలకులు నేరం చేశారని, కొండపై అపచారం చేసి సమర్థించుకుంటున్నారని అన్నారు. అనంతరం ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 15 ఆర్థిక సంఘం నిధుల్లో 6.15 కోట్ల రూపాయలు అంచనాలతో గణేష్ నగర్ రోడ్ నుండి శశి కాలేజ్ వరకు సిసి రోడ్ నిర్మాణం, 1.47 కోట్ల రూపాయల అంచనాలతో ఎస్వీ రంగారావు విగ్రహం జంక్షన్ నుండి గణేష్ నగర్ జంక్షన్ వరకు బీటీ రోడ్ నిర్మాణం 1.80 కోట్ల రూపాయలు అంచనాలతో పట్టణం లోని ఏరియా హాస్పటల్ వద్ద, కొండ్రుప్రోలు వద్ద రెండు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లు నిర్మాణం 3.30 కోట్ల రూపాయల అంచనాలతో 12 కే.ఎల్. మున్సిపల్ ఆఫీస్ వద్ద ఈఎల్ఎస్ఆర్ నిర్మాణం, 2.90 కోట్ల రూపాయల అంచనాలతో ఒక వెయ్యి కే.ఎల్. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ వద్ద ఈఎల్ ఎస్ ఆర్ నిర్మాణం చేపట్టడం ద్వారా పట్టణం లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటునామనారు. 1.05 కోట్ల రూపాయల అంచనాలతో పట్టణంలో ఉన్న మురుగు కాలువల్లో సిల్టు ను ఎప్పటికప్పుడు తొలగించుటకు ఒక మిషన్ కొనుగోలు చేయుటకు పట్టణంలో వివిధ గ్రాంట్లు 17.91 కోట్ల రూపాయలతో 9.65 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. పట్టణంలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే జువ్వలపాలెం రోడ్ లో ఏలూరు కాలవ గట్టు అభివృద్ధి చేయుటకు, ప్రజలకు ఆహ్లాదం కొరకు పట్టణంలోని పార్కులను అభివృద్ధిపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం, 30వ వార్డులో లేఅవుట్ రిజర్వ్ ఖాళీ స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేయుటకు 20 లక్షల రూపాయలు కేటాయించామనారు. పార్కుల నిర్వహణకు 15.5 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. పట్టణం లో గల మెయిన్ రోడ్డు గుంతలు రిపేర్ చేయుటకు 18.5 లక్ష రూపాయలు మంజూరు చేసి ఉన్నామని, 32.5 లక్షల రూపాయలతో ఒకటి రెండు మూడు, 33వ వార్డుల్లో నీటిఫరా మెరుగుపరచుటకు మెయిన్ లైన్, ఇంటర్ కనెక్షన్ లైన్లు వేయుటకు పనులు మంజూరు చేసి ఉన్నామని వివరించారు. 5.50 కోట్ల రూపాయలు అంచనాల తో పంపులు చెరువు వద్ద నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని, డిసెంబర్ 2024 లో పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. అమృత్ 2.0 పథకం కింద 44 కోట్ల రూపాయల అంచనాలతో రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం, 100 కోట్ల రూపాయలతో రెండవ టౌన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రతిపాదనలను తయారుచేసి పంపించటకు చర్యలు తీసుకున్నట్లుగా తెలియజేశారు. నాలుగు కోట్ల రూపాయలతో కడగట్ల చెరువు, మామిడాల చెరువు, తాడేపల్లి చెరువు, మాలకొండ చెరువు మొత్తం నాలుగు చెరువుల అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు, 15 ఎకరాల్లో డంపింగ్ యార్డ్ దగ్గర వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ గాని కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణమునకు ప్రతిపాదనలు తయారు చేసి పంపించుటకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఇన్చార్జి వలవల బాబ్జి ,భారతీయ జనతా పార్టీ ఇను ఈతకోట తాతాజీ , పాలూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ , స్థానిక 12 అవార్డు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రన్న 16,437ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ విడుదల, అవ్వాతాతలకు పింఛన్ రూ.4000, దివ్యాంగులకు రూ.6000 ఇస్తున్నారు. లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్, నిరుద్యోగ యువత భవిష్యత్తుపై వెలుగు సంతకం మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా కల్పించారని, మూడు నెలలోనే పోలవరం, అమరావతి రాజధాని పనులతో పాటు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి అలాగే పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలియజేశారు.అంతేకాకుండా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల లోపే కేంద్ర ప్రభుత్వం నుండి పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ మంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రంతో మాట్లాడి 15 వ ఆర్థిక సంఘం నిధులు మొదటి విడతగా 988.62 కోట్లు, రెండో విడతగా 989 కోట్లు నిధులు విడుదల చేయించిన ఘనత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్కరికే చెల్లిందని పేర్కొన్నారు. వారితో పాటు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు, వర్తనపల్లి కాశీ , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని ఏపీలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుత- ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 23**రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా గోపాలపురంని తీర్చిదిద్దుతా అని స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని పలు గ్రామాలలో సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా గోపాలపురం మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు తప్పనిసరిగా అమలు చేస్తారన్నారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసే బాధ్యత సీఎం చంద్రబాబు నాయుడు పై ఉందన్నారు.అందుకు అనుగుణంగానే ఆయన చర్యలు తీసుకుంటున్నారన్నారు.ఆయన రాజకీయ అనుభవాన్ని జోడించి ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల్లో ఆస్తి ప్రాణ నష్టాలను నివారించడానికి ప్రయత్నించడం అభినందనీయమని కొనియాడారు.కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో టిడిపి జనసేనల కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు.మండలంలోని చిట్యాల గ్రామంలో 30 లక్షల రూపాయల నిధులతో సిమెంటు రహదారి,గోపాలపురంలో 35 లక్షలు,భీమోలు 15 లక్షలు,వాదాలకుంట 15,గోపాలపురంలో ప్రహరీ గోడ నిర్మించడానికి 15 లక్షలు నిధులతో రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే మద్దిపాటి భూమి పూజ చేశారు.మండలంలోని 95 లక్షల రూపాయల నిధులతో 2024 మీటర్లతో సిమెంట్ రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.174 మీటర్ల పొడవు ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు.ఆయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గెల్లా శ్రీను బాబు, తొర్లపాటి రాము, ఆకుల సుబ్రహ్మణ్యం, దుగ్గిరాల శ్రీనివాసరావు, మద్దిపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి 24 కోట్లు మంజూరు -ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం పెన్ పవర్ సెప్టెంబర్ 23** నియోజకవర్గ అభివృద్ధికి 24 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వాటితో నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.మండలంలోని కరిచర్లగూడెం గ్రామంలో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మద్దిపాటి మాట్లాడుతూ రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానన్నారు.నియోజకవర్గం ప్రజానీకానికి తను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు.విజయవాడలో వరదలు సంభవించినప్పుడు తాను దేవరపల్లి లో జరిగిన సమావేశంలో వరద బాధితులను ఆదుకోవాలని అన్నారన్నారు.అనంతరం తాను విజయవాడ వెళ్లి వరద బాధితులకు సేవలు చేశానన్నారు.ఆ సందర్భంలో నియోజకవర్గంలోని నా ప్రశానికం నా పిలుపుమేరకు సుమారు 70 లక్షల రూపాయల నిధులు సేకరించడం తనకి ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు ఉండగా వరద బాధితుల సహాయార్థం ముందుగా స్పందించి సుమారు 15 వేల మంది బాధితులకు సరిపడగా ఆహార పదార్థాలు త్రాగునీరు అందించిన ఘనత గోపాలపురం నియోజకవర్గానికే దక్కుతుందని కొనియాడారు.తాను ప్రజల మనిషినని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.కరిచర్లగూడం గ్రామంలో ప్రజల అభీష్టం మేరకు లింక్ రోడ్ల నిర్మాణంతో పాటు జాతీయ రహదారి నుండి గ్రామం వరకు సిమెంట్ రహదారి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రహదారికి శంకుస్థాపన చేశారు.కార్యక్రమానికి ముందు గోపాలపురంలో జరిగిన స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను తదితర విషయాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రంగుల సత్యనారాయణ, టిడిపి నాయకులు ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, గ్రామ సర్పంచ్ పటాన్ అన్వర్ భాష, కొర్లపాటి రాము,జేష్ట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి 4.50 కేజీల పట్టివేత, 3గురు అరెస్టు

### డొంకరాయి ఎస్సై శివకుమార్



**చింతూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** డొంకరాయి పోలీస్ స్టేషన్ ఎదురుగా వెహికల్ చెకింగ్ చేస్తుండగా సీలేరు వెట్కపు నుండి డొంకరాయి వస్తున్న మహీంద్రా జైలో కారు ఆపి తనిఖీ చేయగా రూ.23,000 విలువ చేసే 4.5 కేజీల గంజాయిని రవాణా చేస్తున్న కృష్ణా జిల్లాకి చెందిన తలారి మణికంఠ, లంకపల్లి మధు కుమార్, ఏలూరు జిల్లా కి చెందిన వడ్డాది మున్ని లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసులో మహీంద్రా జైలో కారు %ూూ37ుజు% 0429 తో పాటూ, రెండు సెల్ ఫోన్లు ను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం, ప్రవేశపెట్టిన కార్యక్రమాలు వేగవంతం చేయాలి.

### వివిధ జిల్లాల కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

**అమలాపురం ,పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** స్వర్ణాంధ్ర 2047 స్వచ్ఛత హి సేవ, ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు సోమవారం సాయంత్రం అమరావతి నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వర్ణాంధ్ర 20 47 పై ప్రజాభి ప్రాయాలు స్వచ్ఛతహి సేవ కార్యక్రమా లు ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ ప్రక్రియలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర 20 47 విజన్ డాక్యుమెంటే షన్ పై అభిప్రాయాలు, సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ, స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల అమలు చేస్తున్న పంచాయ తీరాజ్ మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ సిబ్బందికి ఇటీవల నిర్వహించిన బదిలీలకు సంబంధించి అక్టోబర్ రెండు వరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వరాదని ఆదేశించారు. ఇది మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ ప్రజా వేదికల కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. పేదరిక నిర్మూలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా రాష్ట్రాభివృద్ధికి ప్రజల ఆలోచనలు,






సలహాలు స్వీకరించాల న్నారు. జిల్లా సమగ్రాభి వృద్దే లక్ష్యంగా రూపొంది స్తున్న స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్లో జిల్లాస్థాయి ప్రణాళిక ప్రస్ఫుటంగా ఉండేలా ప్రజలు సూచన లు, సలహాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వికసిత్ భారత్ నేపథ్యంలో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధన కోసం మండల, జిల్లాస్థాయిలో అభిప్రాయ సేకరణ అనంతరం ఆయా ప్రణాళికలను క్రోడికరించి జిల్లాస్థాయి ప్రణాళికను అక్టోబరు 15 లోగా ప్రభు త్వానికి అందజేయ నున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రానున్న ఐదేళ్ల కాలానికి ఒక విజన్తో కూడిన కార్యాచరణ నివేదికను రూపకల్పన చేయనున్న ట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి శాఖ ప్రజా భిప్రాయ సేకరణలో భాగంగా రాష్ట్రాభివృద్ధికి ప్రజల ఆలోచనలు, సలహాలు స్వీకరించాల న్నారు.

జీవన ప్రమాణాల పెంపు, సుస్థిర, పర్యావరణ అనుకూల వృద్ధి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, భావి నైపుణ్యా లు, శ్రామిక శక్తిని ప్రోత్సహించే క్రమం, పాలన మెరుగు విషయాల్లో ప్రజలు ఆలోచనలు పంచుకోవా లని కోరారు. లక్ష్యసా ధనలో నిర్ణ యాత్మక పాత్ర పోషించాల్సి ఉంటుం దన్నారు. డాక్యుమెం టేషన్ రూపకల్పనలో భాగంగా ఈనెల 21 నుంచి అక్టోబరు ఐదో తేదీ వరకు నిర్వర్తిం చాల్సిన కార్యాచరణను వివరించారు ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, రైతులు, వాణిజ్యరంగం, ఇతర అసోషియేషన్లు భాగస్వామ్యం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు డిపిఓ డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై దాడి చేసిన ఎస్సై షరీఫ్. 300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.



**దేవీపట్నం,పెన్ పవర్,సెప్టెంబర్23:**మండలంలో దేవారం గ్రామంలో నాటుసారా తయారీ స్థావరాలపై ఎస్సై కే.షరీఫ్ దాడులు నిర్వహించారు.ఈ దాడిలో భాగంగా 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా నాటుసారా తయారీ రవాణా అమ్మకం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,సారా తయారు చేసే వాళ్ళు ఎవరైనా తమ పద్ధతిని మార్చుకోకపోతే పీడీ యాక్ట్ పెట్టి జైలు పంపేందుకు కూడా వెనకాడబోమని తెలియజేశారు.

## వాహన తనిఖీ చేస్తున్న పోలీసులు.



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** రాజమండ్రి రూరల్ బొమ్మూరు పరిధి లో పోలీసులు వాహనాల తనిఖీ చేశారు. ఈ వాహనాల తనిఖీలో భాగంగా రాజమండ్రి నగర శివారు ప్రాంతమైన లాలాచెరువు హౌసింగ్ బోర్డు వద్ద ద్వి చక్ర వాహనాల పత్రాల పరిశీలన, వాటిపై వున్న పెండింగ్ చలానా లావాదేవీలు పరిశీలన చేస్తున్నమని ఎస్ ఐ కుమార్ తెలిపారు. ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీ చేస్తున్నామని ఎస్ ఐ ప్రేమ్ కుమార్ చెప్పారు. రాజమండ్రి నగరంలో,నగర శివారులో పలు చోట్ల వెహికల్ చెకింగ్ నిర్వహించారు.ఈ వాహనాల తనిఖీలో కానిస్టేబుల్ సురేష్ తదతరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం పట్టివేత ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**మండపేట.పెన్ పవర్.సెప్టెంబర్ 23 :** అక్రమంగా మద్యం బాటిల్స్ ను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సోమవారం మండపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేసారు. పట్టణ ఎస్ఐ హరికోటి శాస్త్రి కథనం ప్రకారం యానాం నుంచి మండపేటకు యాక్టివా మోటారు సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు మద్యం బాటిల్స్ ను తరలిస్తున్నారన్న సమాచారం పై ఎస్సై శాస్త్రి తన సిబ్బందితో దాడి చేశారు. తాళ్లరేవు మండలం నీలపల్లికి చెందిన పత్తి శివ సత్యనారాయణ, యానాంకు చెందిన గుర్రం భైరవ స్వామి లిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి యాక్టివా మోటారు సైకిల్ ను, 100 మద్యం 180 ఎంఎల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ మేరకు కేసు నమోదు చేసి నిందితులను ఆలమూరు కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి నిందితులకు రిమాండ్ విధించినట్టు ఎస్సై శాస్త్రి తెలిపారు.

## సిబిఐ విచారణ జరిపించాలి

### -కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు టి కే విశ్వేశ్వర్ రెడ్డి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**గత జగన్ ప్రభుత్వంలో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు లో వాడే నెయ్య లో జంతు కొవ్వుని, చాపల నూనెను కలిపి తయ్యారి చేసిన నెయ్యిని కొనుగోలు చేసి శ్రీవారి లడ్డు తయారీకి వాడారని ఇది కోట్ల మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే ఆరోపణలు చేస్తున్నారని నిజ నిర్ధారణ జరగాలంటే సిబిఐ విచారణ చేపట్టాలని కాంగ్రెస్ కమిటీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు టి కె విశ్వశిర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రస్తుతలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల తిరుపతి విషయంలో సిబిఐ విచారణ చేపట్టి 6 నెలల గడువుల విసరణ పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దైవంతో పరాచీకాలు సరికాదని నిజ నిర్ధారణ జరిగితే దోషులు ఎవరన్నది ప్రజలకు తెలుస్తాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెజవాడ రంగారావు, అబ్దుల్లా షరీఫ్, కిషోర్ జైన్, దేవతా సుధాకర్, రాష్ట్ర ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జెటి రామారావు, పిసిసి మెంబర్ చింత వెంకటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోతా శారద పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి: పద్మారావు

### పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**పోదూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -23:**ప్రజలందరి ఆరోగ్యాల కోసం అహర్నిశలు శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని బిజెపి పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు సూచించారు. బిజెపి జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్వచ్ఛతా హే సేవ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వర్ణనాతీతమని ఆయన అన్నారు. తెల్లవారక ముందే నిద్రలేచి తన ఇంటిని, తన ఇంటివారిని విడచి, పల్లెలను, పట్టణాలను పరిశుభ్రం చేయడంలో అలుపెరగని సేవలను అనునిత్యం అందిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాలకు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెడుతున్నారని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాలపై ప్రజలంతా శ్రద్ధ చూపాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను అనునిత్యం గౌరవించాలని, అది మనందరి బాధ్యత అని గుర్తు చేశారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి, గౌరవించాలని తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా, కో. కన్వీనర్ దొంగ కుమార్ గారు, హస్పటల్ కరస్పాండెంట్ రవికుమార్ గారు, పాలకొల్లు టౌన్ టిడిపి ప్రెసిడెంట్ జే.వీ. ప్రసాద్ గారు, రూరల్ అధ్యక్షులు మారిశెట్టి దశ వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గూడవల్లి వాసుదేవ, కోసాధికారి బొడ్డేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెన్మత్స వెంకటరామరాజు, కార్యవర్గ సభ్యుడు టి.సుబ్బారావు, గౌరీ శ్యామల, కుక్కల ఈశ్వరావు తదితరులు హాజరై పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు.

# నేటినుండి ఆలయాల వద్ద ఎమ్మెల్యే బత్తుల ప్రాయశ్చిత్త దీక్షలు



### -మీడియా సమావేశంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** పవిత్ర మైన తిరుమల ప్రసాదం లడ్డూను జంతువుల నెయ్యితో తయారు చేయడం, పంపిణీ చేయడం దేశ, విదేశాల్లోని హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతిన్నాయని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ హయం లోనే టీటీడీ దేవస్థానం బోర్డులు పనిచేసాయని, ఆనాటి పాలకవర్గాలు, అధికారులదే బాధ్యత అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ హయంలో జరిగిన వ్యవహారంపై జగన్ అసత్యలతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తక్కువ ధర నెయ్యితో లడ్డు తయారీలో నాణ్యత ప్రమాణాలు తగ్గుతాయన్న విషయం జగన్ కు తెలిసిందేనన్నారు. అవసరమైతే పాత లడ్డూలను శాస్త్రీయ పరీక్షలకు పంపించాలని, సిబిఐ విచారణ జరిపించి ,కేవలం 6 నెలల్లోనే కేసు ముగించి లడ్డు దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన లడ్డు అపచారంపై రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షల స్ఫూర్తిగా తాను కూడా రాజానగరం నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల్లో ప్రాయశ్చిత్త దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద దీక్ష చేపడుతున్నామని 11 రోజుల పాటు చేస్తమన్నారు. పనితనంలో చంద్రబాబుకు, జగన్ కు చాలా అంశాల్లో వ్యత్యాసం ఉందని శ్రీ వెంకటేశ్వర స్వామి తో ఆటలాడిన వాళ్ళకి శిక్ష తప్పదన్నారు.

రాబోయే రోజుల్లో సొంతంగా టీటీడీ గోశాల ఆవుల సంఖ్య పెంచి నెయ్యి తయారీ కి చర్యలకు ప్రభుత్వం నిర్ణయించి న్నట్లు తెలిపారు.తిరుమల లడ్డు వ్యవహారం పై విచారణ జరపాలని కోరుతూ జగన్ ప్రధానమంత్రి , సుప్రీంకోర్టు కి లేఖలు రాయడం దొంగ దొంగ అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేసారు. జగన్ హయంలో పాలక వర్గాలు తిరుమల పవిత్రతను, సాంప్రదాయలను కాపాడపోగా, భ్రష్టు పట్టించారని అన్నారు.

వంద రోజుల్లో మూడు హామీలు అమలు


వంద రోజుల్లో ఎన్నో చేశాం త్వరలోనే మిగిలిన హామీలను అమలు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో మూడు హామీలను నెరవేర్చమని, మిగిలిన హామిలను కూడా త్వరలోనే అమలు చేస్తామన్నారు. పింఛన్లు పెంచి ఇచ్చామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామన్నారు. నకిలీ, నాణ్యతలేని మద్యం సరఫరా స్థానంలో నాణ్యమైన మద్యం పాలసీ అమలు చేస్తామని, ఈ దీపావళి నుంచి గ్యాస్ సిలిండర్లు పథకాన్ని అమలు చేస్తామన్నారు. విజయవాడ వరద బాధితులను 73 ఏళ్ల వయసులో సిఎం చంద్రబాబు మానిటీరింగ్ చేసి ప్రజల ప్రశంసలు అందుకు న్నారన్నారు. డిప్యూటీ సీఎం సొంత నిధులు 4 కోట్లను 400 పంచాయతీలకు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రలకు రూ .కోటి రూపాయలు చొప్పున వరద సహాయాన్ని అందించారన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు రూ.1000 కోట్ల బకాయిలను చెల్లించామని, మిగిలిన 674 కోట్లను వచ్చే డిసెంబర్లో రైతుల బకాయిలను చెల్లిస్తామన్నారు.రాజానగరంలో పాలిటెక్నిక్ , కోరుకొండలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు

రాజానగరం నియోజకవర్గంలో గత అయిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి పనులు జరుగుతు న్నాయని బత్తుల తెలిపారు. నియోజవర్గంలో రూ. 2000 కోట్ల మేర అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధమయ్యామయన్నారు.రూ.270 కోట్లతో మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయన్నారు. రాజానగరంలో హైస్కూల్లో పాలిటెక్నిక్ కళాశాలను, కోరుకొండలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసామన్నారు. పుష్కర, తొర్రిగడ్డ పురుషోత్తపట్నం కాలవల పుడికను తొలగిస్తున్నామని, చివరి పొలాల వరకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందిస్తున్నామన్నారు. బుచ్చంపేట, మిర్తిపాడు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించామన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి: పద్మారావు

### పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**పోదూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -23:**ప్రజలందరి ఆరోగ్యాల కోసం అహర్నిశలు శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని బిజెపి పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు సూచించారు. బిజెపి జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్వచ్ఛతా హే సేవ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వర్ణనాతీతమని ఆయన అన్నారు. తెల్లవారక ముందే నిద్రలేచి తన ఇంటిని, తన ఇంటివారిని విడచి, పల్లెలను, పట్టణాలను పరిశుభ్రం చేయడంలో అలుపెరగని సేవలను అనునిత్యం అందిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాలకు తమ ఆరోగ్యాలను సైతం ఫణంగా పెడుతున్నారని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాలపై ప్రజలంతా శ్రద్ధ చూపాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను అనునిత్యం గౌరవించాలని, అది మనందరి



బాధ్యత అని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి, గౌరవించాలని తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా, కో. కన్వీనర్ దొంగ కుమార్ గారు, హస్పటల్ కరస్పాండెంట్ రవికుమార్ గారు, పాలకొల్లు టౌన్ టిడిపి ప్రెసిడెంట్ జే.వీ. ప్రసాద్ గారు, రూరల్ అధ్యక్షులు మారిశెట్టి దశ వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి గూడవల్లి వాసుదేవ, కోసాధికారి బొడ్డేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెన్మత్స వెంకటరామరాజు, కార్యవర్గ సభ్యుడు టి.సుబ్బారావు, గౌరీ శ్యామల, కుక్కల ఈశ్వరావు తదితరులు హాజరై పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు.

## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ ఓబీసీ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని జై బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు సోషలిస్ట్ జనత కాంగ్రెస్ కూటమి రాష్ట్ర అధ్యక్షులు గోరింత అప్పలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా వి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. కావున ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కులస్తులకు రిజర్వేషన్ కల్పించాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పలువురు హాజరయ్యారు.

## హిందుస్థాన్ హార్డ్వేర్ ప్రారంభం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:** హిందుస్థాన్ హార్డ్వేర్ వ్యాపార సంస్థను స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ హిందుస్థాన్ హార్డ్వేర్ వ్యాపార అభివృద్ధి దినదిన వర్ధమానంగా ఎదగాలని కోరారు. పట్టణంలో నూతన వ్యాపార సంస్థలు వెలసి గూడెం పరిసర పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండడం మంచి పరిణామమన్నారు. వినియోగదారులకు అనుకూలమైన ధరలకు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వారి అభిరుచులకు అనుగుణంగా మంచి కంపెనీల వస్తు సముదాయం ఇవ్వాలని కోరారు. నాణ్యత ప్రమాణాలను ఎప్పుడైతే పాటిస్తామో ప్రజలకు నమ్మకం కలుగుతుందని తద్వారా వ్యాపార అభివృద్ధి ఎల్లప్పుడూ జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ ను, తాతాజీ ని హిందుస్థాన్ హార్డ్వేర్ యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సందీప్ చౌదరి, చిదంబర రావు చౌదరి, పెచ్చేటి బాబు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## గొల్లపాలెంలో భారీ వర్షం





కాజులూరు, పెన్ పవర్ ,సెప్టెంబర్: మండల పరిధిలో ని గొల్లపాలెం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సుమారు గంటపాటు కుండపోతాగా వర్షం కురిసింది. రెండు గంటల పాటు గొల్లపాలెం కోటిపల్లి ప్రధాన రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులకు గురయ్యారు.ఇదిలా ఉంటే ఇటీవల వేసిన కోటిపల్లి కాకినాడ ప్రధాన రహదారి పై వర్షపు నీరు చేరడంతో కాలువలను తలపించింది. దీంతో ప్రయాణికులు,వాహనదారులు ఆ రహదారి మీదగా వెళ్లాలంటే సాహసం చేయవలసిందే. గొల్లపాలెం పోలీస్ స్టేషన్ సమీపం నుంచి మార్కెట్ సెంటర్ వరకు వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు పలు అవస్థలు పడ్డారు. వర్షపు నీరు పోయే మార్గం లేక కొద్దిపాటి వర్షం వచ్చినా ఆ ప్రాంతంలో ప్రధాన రహదారి జలమయం అవడం విశేషం. వర్షం వస్తే మాకు ఈ పాట్లు తప్పు అంటూ స్థానిక వ్యాపారస్తులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు రోడ్డుపై నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నీరు పోయే మార్గం లేక వర్షం వచ్చినప్పుడు అల్లా తమకు ఇబ్బందులు తప్పడం లేదని ఆటో వాహనదారులు, వ్యాపారస్తులు, బాటసారులు పెన్ పవర్ కు వారు పడుతున్న ఇబ్బందులను వివరించారు.

## నదులను పరిరక్షించుకోవాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 23:**నదులను పరిరక్షించుకోవాలని లయన్ క్లబ్ అధ్యక్షులు మద్దుల విఎస్ శ్రీరామ గుప్త పేర్కొన్నారు. ప్రపంచ నదుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పుష్కర ఘాట్ లో గోదావరిమాత కు పుష్ప మాల సమర్పించి పూజల నిర్వహించారు. అనంతరం సభ్యులందరు గోదావరి నదిలోకి దిగి ఎందరికో త్రాగునీరు అవసరాలు తీరుస్తున్న గోదావరి నదిని పరిరక్షించు కోవాలని, నది కాలుష్యాన్ని నివారించాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథి గా విచ్చేసిన పూర్వపు గవర్నర్ లయన్ గ్రంధి వెంకటేశ్వర రావు క్లబ్ సభ్యుల అందరితో గోదావరి నదిని పరిరక్షించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. లయన్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మన మానవ జీవనాధారానికి అవసరమైన జలాన్ని అందిస్తున్న నదులను పరిరక్షించుకోవాలసిన అవసరముందని అన్నారు. నదీ జలాలు సముద్రం పాలు కాకుండా నదుల అనుసంధానాన్ని కొనసాగించాలని, మానవ జల అవసరాలు తీర్చుకోవడానికి నదీ జలాలు ఉపయోగించుకోవలసిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార స్వామి, అడ్మిన్ లయన్ గ్రంధి వసంత కుమారి, ట్రెజరర్ లయన్ రాఘవరావు, లయన్ బుచ్చిరాజు, లయన్ మాధవరావు, లయన్ భాస్కర రావు, లయన్ మృత్యుజయం, లయన్ సురేష్, లయన్ సాయిరామ్, లయన్ దాసరి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.